TS-02-0202828

GLOBE 24/7 న్యూస్

ప్రతి క్షణం.. మీ ముందు




రంగారెడ్డి | సంపుటి : 1 | సంచిక : 99 | పేజీలు : 6 | మంగళవారం 28 అక్టోబర్ 2025 | వెల : 4/-

# ఫుల్ జోష్‌లో కేసీఆర్



- కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ ఫాంహౌస్‌కే పరిమితమైన గులాబీ బాస్ కేసీఆర్..
- ముందుగా కేసీఆర్ ఫుల్ యాక్టీవ్‌గా కనిపించడమే లీడర్లకు ఎక్కడా లేని సంతోషం నింపిందట
- ఇక ప్రజా సమస్యలు, జూబ్లీహిల్స్‌లో ఉన్న పరిస్థితులపై కేసీఆర్ మాట్లాడిన మాటలు కూడా నేతలను అరటాక్ట్ చేశాయట
- వచ్చేసారి అధికారం మనదే అని కాన్ఫిడెన్స్‌తో ఉన్నారని లీడర్లు తెగ హ్యాపీ అయిపోయారట

హైదరాబాద్

సార్ ఫుల్ జోష్‌లో కనిపిస్తున్నారు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ ఫాంహౌస్‌కే పరిమితమైన గులాబీ బాస్ కేసీఆర్.. జూబ్లీహిల్స్ బైపోల్‌పై పార్టీ నేతలతో సమీక్ష నిర్వహించారు. ఈ మీటింగ్‌కు పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు.. ముఖ్య నేతలంతా అటెండ్ అయ్యారు. ప్రతి ఒక్కరితో నవ్వుతూ మాట్లాడుతూ.. అందరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారట గులాబీ బాస్. అంతేకాదు రివ్యూ మీటింగ్‌లో కేసీఆర్ మాట్లాడిన తీరు కూడా లీడర్లలో ఫుల్ కాన్ఫిడెన్స్ నింపిందట. ముందుగా కేసీఆర్ ఫుల్ యాక్టీవ్‌గా కనిపించడమే లీడర్లకు ఎక్కడా లేని సంతోషం నింపిందట. ఇక ప్రజా సమస్యలు, జూబ్లీహిల్స్‌లో ఉన్న పరిస్థితులపై కేసీఆర్ మాట్లాడిన మాటలు కూడా నేతలను అరటాక్ట్ చేశాయట. ఫాంహౌస్‌లో ఉన్నప్పటికీ సార్ ప్రతీ అంశాన్ని నిశితంగా గమనిస్తున్నారని.. వచ్చేసారి అధికారం మనదే అని కాన్ఫిడెన్స్‌తో ఉన్నారని లీడర్లు తెగ హ్యాపీ అయిపోయారట. ఈ క్రమంలోనే అనారోగ్యం నుంచి కేసీఆర్ పూర్తిగా కోలుకున్నట్లు చెబుతున్నారు బీఆర్ఎస్ ముఖ్యనేతలు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో నిర్వహించిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సన్నాహక సమావేశంలో గులాబీ బాస్ చాలా యాక్టీవ్‌గా కనిపించారని అంటున్నారు లీడర్లు. మీటింగ్‌కు వచ్చిన వారందరిని పేరు పేరునా పలకరించారట. రాష్ట్రంలోని తాజా - మిగతా3లో



## రెండేళ్లు అయిపోయాయి.. ఇంకో మూడేళ్లలో చేసేది ఏమీ ఉండదు

- కాంగ్రెస్ సర్కారుపై కేటీఆర్ సెటైర్లు..
- పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు..
- తెలంగాణ బుల్డోజర్ రాజ్యంపై రాహుల్ ఎందుకు సైలెంట్‌గా ఉన్నడు?
- మోదీ చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాల కంటే.. రేవంత్ త్వరగా అమలు చేస్తడు

హైదరాబాద్

పెద్ద పెద్ద లీడర్లను తీసుకొచ్చిక్కడ కాంగ్రెస్ మైనార్టీ డిక్లరేషన్ ప్రకటించిందని.. మార్పు తెస్తాం అంటూ ప్రచారం చేసిందని కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రెండేళ్ల క్రితం మైనార్టీల కోసం 4వేల కోట్ల బడ్జెట్ పెడతామన్నారనని.. మైనార్టీ సబ్ ప్లాన్ కూడా తెస్తామని చెప్పి కాంగ్రెస్ మాట తప్పిందని.. రెండేళ్లు అయిపోయాయి.. ఇంకో - మిగతా3లో

## రైతులకు నష్టం జరగకుండా పంటలు కొనుగోలు చేయాలి

- ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలి
- పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతాన్ని దృష్టిలో పెట్టుకోవాలి
- పత్తిలో తేమ 12 శాతానికి మించకుండా చూసుకోవాలి



హైదరాబాద్

తెలంగాణకు వర్ష సూచన దృష్ట్యా రైతులకు నష్టం కలగకుండా పంటలు కొనుగోలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఎం ఆదేశాలతో సాయంత్రం కలెక్టర్లతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. పంటల కొనుగోళ్లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించనున్నారు.

పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతాన్ని దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పత్తిలో తేమ 12 శాతానికి మించకుండా చూసుకోవాలని సూచించారు. అంతకు మించితే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదన్నారు. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశామని.. పత్తి రైతులకు గరిష్ఠ మద్దతు ధర అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.




## 12 రాష్ట్రాలలో ఎస్ఐఆర్ రెండో దశను ప్రారంభిస్తాం

- కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్
- 1951నుంచి 2004 వరకు ఎనిమిది సార్లు ఎస్ఐఆర్ నిర్వహించారు
- 21ఏళ్ల తర్వాత మళ్లీ ఎస్ఐఆర్ విజయవంతంగా పూర్తి చేస్తున్నాం.
- బిహార్‌లో ఎస్ఐఆర్‌పై ఎవరు అభ్యంతరాలు చెప్పలేదు
- త్వరలో రెండో దశలో 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ నిర్వహిస్తాం.

## కొత్త సీజేఐగా సూర్యకాంత్



- తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ పేరును ప్రతిపాదించిన సీజేఐ బీఆర్ గవాయ్
- సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సూర్యకాంత్..
- 2001 మార్చిలో ఆయన సీనియర్ న్యాయవాదిగా నియమితులయ్యారు

## తెలంగాణలో గన్ కల్చర్ పెరుగుతోంది

- కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల కాళ్లు పట్టుకునే దుస్థితికి తీసుకొచ్చింది
- రైతులు పండించిన పంటను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలి
- జూబ్లీహిల్స్‌లో పోటీ మజ్లిస్- భాజపా మధ్యే
- “జూబ్లీహిల్స్‌లో మజ్లిస్-భాజపా మధ్యే పోటీ ఉంటుంది
- ప్రజలు భాజపాకు ఓటేయకుంటే మజ్లిస్ సీట్లు 8 అవుతాయి



## డిజిటల్ అరెస్ట్.. అత్యంత భయంకరమైన ముప్పు

- డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా
- ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలి
- పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలి
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



## ఇదెక్కడి యవ్వారంరా బాబూ..ఒక మగాడి కోసం ఇద్దరు మహిళలు పోటీ

**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** ఒక అమ్మాయి కోసం ఇద్దరు అబ్బాయిలు కొట్టుకోవడం అనేది కామన్..ఇలాంటి ఘటనలు మనం చాలానే చూసి ఉంటాం. కానీ ఒక అబ్బాయి కోసం ఇద్దరు అమ్మాయి కొట్టుకోవడం అనేది చాలా అరుదు.. అచ్చం ఇలాంటి ఘటనే ఇప్పుడు ఒంగోలు జిల్లాలో వెలుగు చూసింది. ఒక యువకుడిపై మనసు పడిన ఇద్దరు మహిళలు.. అతడి కోసం గొడవలు పడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒక యువకుడిపై ఇద్దరు మహిళలు మోజు పడ్డారు.. ఒంగోలులో కేటరింగ్ పనులు చేసుకుంటున్న ఆ ఇద్దరు మహిళలు స్నేహితులే.. ఒకరు సీనియర్, మరొకరు జూనియర్.. తమతో సన్నిహితంగా ఉంటున్న ఆ యువకుడితో ఈ ఇద్దరూ వివాహేతర సంబంధం పెట్టుకుని ఎవరికివారు ఇదే జీవితం అన్నట్టుగా ఉంటున్నారు. ఈ క్రమంలో అతడికోసం ఆ ఇద్దరు మహిళల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. దీంతో ఒక మహిళకు దూరమయ్యాడు ఆ యువకుడు. దీంతో ఈ వ్యవహారం కేసుల వరకు వెళ్ళింది. దీంతో ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒంగోలులోని చంద్రయ్య నగర్‌లో నివాసం ఉంటున్న స్నేహితులైన ఇద్దరు మహిళలలు.. కేటరింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరిద్దరూ అక్కడే పనిచేస్తున్న ఓ యువకుడిపై మోజుపడి అతడితో విడివిడిగా సహజీవనం సాగిస్తున్నారు. అయితే గత కొన్ని రోజులుగా ఈ లైంగిక సంబంధాల కారణంగా ఇద్దరు మహిళల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈనెల 25న ఆరుగురు వ్యక్తులు వచ్చిన సీనియర్‌ను బలవంతంగా ఎత్తుకెళ్లి మిర్యాలపాలెం సెంటర్ దగ్గర ఒక ఇంట్లో బంధించారు. ఆ తర్వాత ఆమెను చిత్రహింసలు పెట్టి.. ఆమె బట్టలు ఊడదీసి దాడికి పాల్పడ్డారు. ఆపై గందరగోళం సృష్టించారు. దీన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టి వైరల్ చేశారు. అయితే ఎలాగోలా తన స్నేహితురాలి సాయంతో అక్కడి నుంచి తప్పించుకుని పోలీసులను ఆశ్రయించింది.

## అయ్యప్ప మాలలో మందు తాగుతూ అడ్డంగా దొరికిపోయిన అయ్యప్పా!



**గ్లోబ్ న్యూస్ 24/7 హైదరాబాద్:అక్టోబర్ 27 :-** కొంతమంది భక్తులు అయ్యప్ప మాల ధారణ చేయడం మనందరికీ తెలిసిందే. ఎంతో పవిత్రతో, నిష్టతో 41 రోజుల పాటు కఠిన దీక్ష కోసం మాల ధారణచేస్తూ అయ్యప్పపై తమ భక్తిని చాటుకుంటుం టారు. అలాంటి అయ్యప్ప మాల ధరించిన ఓ వ్యక్తి మద్యం తాగుతూ అడ్డంగా తొరికిపోయాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. దీంతో సదరు వ్యక్తిపై నెటిజన్లు, భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ జరిగిందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న ఈ వీడియోలో అయ్యప్ప మాల ధరించి ఉన్న ఓ వ్యక్తి గదిలో రహస్యంగా బీర్ తాగుతుండగా తోటి స్వాములు పట్టుకున్నారు. ఇదంతా వీడియో తీశారు. గదిలో కూర్చుని బీర్ తాగుతుండగా రూమ్?లోకి వచ్చిన మిగతా స్వాముల ను చూసి సదరు స్వామి ఒక్కసారిగా కంగారుపడి పోయాడు. తోటి స్వాములను చూడగానే ముఖాని దాచుకుంటూ అక్కడి నుంచి వెళ్లిపోయే ప్రయత్నం చేశాడు. కానీ అతడిని బయటకు వెళ్లకుండా ఆపేసిన తోటి స్వాములు.. మనిషివా పశువువా? ఇదేం బుద్ధి తక్కువ వ్యవహారం? మద్యానికి దూరంగా ఉండలేకపోతే మాల తీసేయాలని హెచ్చరించారు.

## యాకూబ్ ఇదేం బెకూబ్ పని విద్యార్థినుల బాత్రూంలో కెమెరా

**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకున్న అమానుష ఘటన స్థానిక ప్రజలను, విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఆవేదనకు గురి చేసింది. పాఠశాలలో పని చేస్తున్న అటెండర్ యాకుబ్ పాషా గత ఏడాదికాలంగా పాఠశాలలో చదువుకుంటున్న అమ్మాయిలను వేధిస్తున్నాడనే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఆ పాఠశాలలో పనిచేస్తున్న అటెండర్ అమ్మాయిలను తరచుగా అనవసరంగా మాట్లాడటం, బాత్రూం వైపు వెళ్తున్నప్పుడు వారి ఫోటోలు మొబైల్‌లో తీయడం తో పాటు రహస్యంగా కెమెరాలు పెట్టడం లాంటి చర్యలకు పాల్పడుతున్నాడని విద్యార్థినులు తెలిపారు. అతను తీసిన ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతానని బెదిరిస్తూ విద్యార్థులను మానసికంగా వేధించినట్లు సమాచారం. ఈ వ్యవహారం గత కొంతకాలంగా కొనసాగుతుండగా, విద్యార్థులు మరియు కొందరు తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి, ఉపాధ్యాయులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు పెద్దగా స్పందించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ ఘటన ఇంత పెద్ద స్థాయికి చేరిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థిని ధైర్యం చేసి తన తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో ఈ ఘటన బయటపడింది. గ్రామంలో ఒక్కసారిగా కలకలం రేగి, పాఠశాల వద్ద తల్లిదండ్రులు, ప్రతినిధులు భారీగా చేరి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు పాఠశాలకు చేరుకుని విచారణ చేపట్టారు. విద్యార్థుల వాంగ్మూలాలు, మొబైల్ ఫోన్ తో పాటుగా అటెండర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. "పిల్లలు పాఠశాలకు భయంతో వెళ్ళే పరిస్థితి ఏర్పడింది. పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. మా పిల్లలకు న్యాయం చేయాలి, బరి తెగించిన సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ ఏకపక్షంగా నన్ను బయటకు పంపింది.. కవిత ఎమోషనల్

**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27:-** బీఆర్ఎస్ ఏకపక్షంగా తనను బయటకు పంపిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో అన్ని బాధ్యతలకు తాను రాజీనామా చేసి.. మళ్లీ జనం ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. ఎవరి పనితీరు ఏమిటో రివ్యూ చేసుకుని ఉంటే మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయేది కాదని తెలిపారు. జనంబాటకు చాలామంది అండగా నిలుస్తున్నారని వ్యాఖ్యానించారు. జనంబాట చేపట్టిన తనపై ఓ ఎంపీ లేనిపోని ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు కవిత. ఇవాళ నిజామాబాద్ జిల్లాలో రెండో రోజు కవిత జనంబాట కొనసాగుతోంది. మోపాల్ మండలం బైరాపూర్ గ్రామంలో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు.

**ఆ ఎంపీ చిట్టా బయట పెడతా..**

ఎంపీ అర్వింద్ రాజీనామా చేస్తే బీసీ బిల్లు అదే వస్తుందని చెప్పుకొచ్చారు. అతని చిట్టా త్వరలోనే బయట పెడతానని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను అణచి వేస్తోందని ఫైర్ అయ్యారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ కోసం జనంబాట పట్టానని ఉద్ఘాటించారు. ప్రతీ జిల్లాలో చాలా కార్యక్రమాలు చేపడతానని వివరించారు. మునిగిపోయే పడవ కాంగ్రెస్‌తో తనకేం ఏం సంబంధమని కవిత ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లాలోని యంచ గ్రామంలో ముంపు ప్రాంతాలను చూశామని చెప్పుకొచ్చారు కవిత.

**రైతులు దగా పడ్డారు..**

అన్నదాతలకి ఎకరానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ. 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 70 వేల ఎకరాల్లో మొక్కజొన్న రైతులు దగా పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. 80 శాతం మంది రైతులు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకున్నాక కొనుగోలు కేంద్రాలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డి సర్కార్ మరోసారి ఆలోచించాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో అన్నదాతలు ఒక్కో క్వింటాకు రూ.700 నష్టపోయారని వాపోయారు. ధాన్యం తడిసి చెడిపోయిందని తెలిపారు కవిత.

**బీజేపీ ఎంపీ ఉన్నా లేనట్లే...**

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మొక్కజొన్న, వరికి వెంటనే బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్‌లో బీజేపీ ఎంపీ ఉన్నా లేనట్లేనని ఎద్దేవా చేశారు. మాధవనగర్ రైల్వే బ్రిడ్జిని కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. మాధవనగర్ రైల్వే బ్రిడ్జి విషయంలో కేసీఆర్ హయాంలో తమపై ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. మాధవనగర్ రైల్వే బ్రిడ్జి ఏర్పాటు చేయకుండా ఇప్పుడూ ఎవరూ అడ్డు పడుతున్నారని కవిత ప్రశ్నించారు.

**పట్టాలు వెంటనే ఇవ్వాలి..**

నిజామాబాద్ జిల్లాలో రెండో రోజు తెలంగాణ జాగృతి జనంబాట కొనసాగుతోంది. మోపాల్ మండలం బైరాపూర్ గ్రామంలో పోడు భూముల బాధిత రైతు ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించారు కవిత. అటవీశాఖ అధికారులు గడ్డి మందు కొట్టిన ప్రకాష్ పొలాన్ని పరిశీలించారు. చేతికి వచ్చిన పంటను ధ్వంసం చేయడం సరికాదని పేర్కొన్నారు. రైతు ప్రకాష్ కుటుంబానికి పంట పరిహారాన్ని కలెక్టర్ వెంటనే చెల్లించాని డిమాండ్ చేశారు. %=ాఖీ=% పట్టాలు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని కోరారు. మంచిప్ప రిజర్వాయర్ ముంపు తగ్గిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ముంపు గ్రామాల పోడు భూములకు ఎందుకు పట్టాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అత్యుత్సాహంతో ఫారెస్ట్ అధికారులు గిరిజన రైతులను వేధించడం తగదని కవిత పేర్కొన్నారు..


## ఉత్తరాంధ్రలో మళ్లీ "రియల్" బూమ్..!

**ఊపందుకుంటున్న రియల్ ఎస్టేట్**

**డేటా సెంటర్లు, ఐటీ సంస్థలు, ఇన్ ఫ్రా, ఎనర్జీ కంపెనీల రాకతో విశాఖలో హైప్**

**భోగాపురం ఎయిర్ పోర్టు, టూరిజం, హోటల్స్ తో విజయగరంలో ఊపు**

**మిట్టల్ స్టీల్, డ్రగ్ పార్కు, ఫార్మా కంపెనీల రాకతో అనకాపల్లి జిల్లాలో ఊతం**



**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** గత కొద్దిరోజులుగా పడకేసిన రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో ఎట్టకేలకు కదలిక వచ్చింది. సుదీర్ఘకాలంలో డల్ అయి రియల్టీ రంగంలో ఇప్పుడు కాస్తా ఊపు కనిపిస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అంతర్జాతీయ, జాతీయ స్థాయి ప్రఖ్యాత సంస్థలు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో వచ్చేందుకు ఆసక్తి కనబరుస్తుండటంతో రియల్టర్లు నోట్ల కట్టలను సర్దుతున్నారు. ప్రపంచ మేటి ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ నోట వైజాగ్ బ్యూటిఫుల్ కోస్టల్ టౌన్ అనే మాట వచ్చిన దగ్గర నుంచి దేశ, విదేశాల నుంచి ఇన్వెస్టర్ల చూపు విశాఖ వైపు పడుతుండటంతో రియల్టీ రంగం మళ్లీ కళకళలాడేందుకు ముస్తాబవుతోంది. మరోవైపు ఇటీవల కేంద్ర ప్రభుత్వం కనస్ట్రక్షన్ మెటీరియల్ పై జిఎస్టీని 18 శాతానికి తగ్గించడంతో నిర్మాణ వ్యయం కూడా బాగా తగ్గిపోవడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు కూడా పెట్టుబడి ప్రాతిపదికనే కాకుండా నివాసయోగ్య ఇల్లు నిర్మించుకోవాలనే ఆలోచనతో ఇటీవల చర్చలు కూడా బహిరంగంగా జరుగుతున్నాయి. ఇలా వరుసగా పరిణామాలన్నీ కలసి వస్తుండటంతో ఇటు అనకాపల్లి జిల్లా నక్కపల్లి మొదలుకుని విశాఖ, విజయనగరం జిల్లా మీదుగా, శ్రీకాకుళం జిల్లా వరకు రియల్ ఎస్టేట్ బూమ్ ఊపందుకోవడమే కాకుండా ధరలు కూడా పెరుగుతుండటం, రాబోయే రోజుల్లో ఏ స్థాయికి వెళతాయన్న అనుమానంతో ఇప్పుడే చక్కబెట్టుకోవాలనే ఆలోచన కూడా చాలమందిలో మొదలవుతోందని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి వ్యాఖ్యానించారు అంటే కదలిక కాస్తా పరుగులు తీయడం ఖాయమనే వాదన వినిపిస్తోంది.

ఇప్పుడు వస్తున్న డేటా సెంటర్లు ,గూగుల్, రైడెన్, మెటా, సిఫీ, టీసీఎస్ ,అదాని, ఐటీ డవలప్మెంట్ సెంటర్స్ టీసీఎస్,కాగ్నిజెంట్, యాక్సెంచర్,ఇన్ఫోసిస్ , ఇన్ ఫ్రా ప్రాజెక్ట్స్ భోగాపురం ఎయిర్ పోర్టు ఏరో సిటీ ,మెట్రో రైలు, ఫ్లైఓవర్లు , కోస్టల్ హైవే కేబుల్ బ్రిడ్జి,టూరిజం ప్రాజెక్టులు రహేజా

## మోకుదెబ్బ రాష్ట్ర, జిల్లా నాయకుల నియామకం



**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27:-** హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో సిద్దిపేట్ జిల్లా బెజ్జంకి మండలం వడ్లూర్ గ్రామానికి చెందిన బుర్ర శ్రీనివాస్ గౌడ్ ని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా, మరియు నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రీ నగర్ కాలనికి చెందిన చంద్రగిరి సుతేజ్ గౌడ్ ని నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్ గార్లు నియమించి నియామక పత్రాలను అందజేసి వారిని శాలువలు, పూల మాలలు, పుష్ప గుచ్చాములతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజ్ గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్, జాతీయ కార్యదర్శి కేసరి ఆంజనేయులు గౌడ్, జాతీయ నాయకులు సిపతి లింగాగౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్, పోశాల వెంకన్న గౌడ్, పచ్చిమడ్ల స్వామి గౌడ్ రాష్ట్ర కార్యదర్శి బుచ్చ%శీ%గారి కిషన్ గౌడ్ తుమ్మల భార్గవ్ గౌడ్, సాయి తేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కళలకు పుట్టిల్లు ఆష్ట గ్రామం



**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామంలో దీపావళి అనంతరం పాడ్యమి సందర్భంగా డాంగ్ణేయ పౌరాణిక నాటకాన్ని ఆష్ట గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగింది. మహాభారతంలోని ఒక ఘట్టాన్ని తీసుకొని దుర్వాస మహాముని చేత రంభ శాపగ్రస్తురాలై దినమంతా గుర్రములాగా, రాత్రి మాములు రూపంలో కనిపించడం, ఈమెను డాంగ్నేయ మహారాజు ప్రేమించడం వంటి ఘట్టాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పౌరాణిక గురువులు ఉద్గిరి నడిపి గంగాధర్ మాట్లాడుతూ ఆష్ఠ గ్రామం కళలకు పుట్టినిల్లు అని, ఊరిలో ఉన్న కుటుంబాలలో కుల మత తేడాలు లేకుండా అందరిలోనూ అత్యుత్తమమైన కళ దాగి ఉందని ఆయన తెలియజేశారు.చెక్కు చెదరని కళ మా ఊరి సొంతం అని పంతులు ఉద్గిరి నడ్పి గంగాధర్ అన్నారు. 1988 కాలం నుండి ఆర్మూర్ సాయి రెడ్డి గురువు నుండి ఈ కళ నేటి వరకు విరజిల్లుతున్నదని ఇందులోనూ భజన కార్యక్రమాలలో మహిళలు సైతం ఎక్కువగా పాల్గొనడం ఆధ్యాత్మికతకు నిదర్శనం అని పేర్కొన్నారు.

నాటి నుంచి నేటి వరకు వందలాది పౌరాణిక నాటకాలను నేర్పించి ప్రదర్శించినందుకు గాను ఉద్గిరి నడిపి గంగాధర్ కి తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కళామండలి ఆధ్వర్యంలో పౌరాణిక రత్న పురస్కారాన్ని అందజేయడం జరిగింది.ప్రభుత్వ పథకాల ప్రచారంలోనూ మా కళాకారులు సాట్ల గంగా ప్రసాద్ ఏ పౌరాణిక నాటకం వేసిన జోకర్ పాత్ర అతి కీలకమైనది. దానిని ఒక్క సాట్ల గంగ ప్రసాద్ మాత్రమే భర్తీ చేయగలరని ఊరి వాళ్ళ ప్రగాఢ విశ్వాసం. అతను వేదికపైకి ఎక్కితే నవ్వులే నవ్వులు.1992 వ సంవత్సరం నుంచి ప్రభుత్వ పథకాలపై సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో పల్లె సుద్దులు వీధి నాటకాల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో వేలాది ప్రదర్శనలు ఇచ్చామని గంగ ప్రసాద్ తెలియజేసారు.

## ఓ డ్వాక్రా మహిళ ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకో మన అప్పు మన వివరాలు మనమే తెలుసుకోవచ్చు



**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** ఏపీలో డ్వాక్రా మహిళల కష్టాలకు చెక్ పడింది. స్వయం సహాయక సంఘాలకు పారదర్శక సేవలు అందించేందుకు ప్రభుత్వం కొత్త యాప్‌లను ప్రవేశపెట్టింది. ఇప్పటికే "మన డబ్బులు.. మన లెక్కలు", "స్త్రీనిధి" ద్వారా డీఆర్డీఏ- వెలుగు శాఖల అధికారులు వివరాలు సేకరించారు. తాజాగా "మొబైల్ బుక్ కీపింగ్.2" ను తీసుకొచ్చారు. వీవోఏలు క్షేత్రస్థాయిలో సభ్యుల ఇళ్లకు వెళ్లి, అక్కడే జీపీఎస్ ఆన్ చేసి, ఫొటోలు, ఇతర వివరాలను నమోదు చేస్తున్నారు. ఈ కొత్త యాప్‌ల ద్వారా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాల్లో పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. యాప్‌తో, వీవోఏలు (వాలంటీర్లు) నేరుగా సభ్యుల ఇళ్లకు వెళ్తారు. అక్కడ, సంఘం సభ్యుల వివరాలను, వారి ఆర్థిక లావాదేవీల వివరాలను సేకరిస్తారు. డ్వాక్రా సంఘాల పనితీరును మరింత పారదర్శకంగా, సులభంగా నిర్వహించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. మన డబ్బులు.. మన లెక్కలు కొత్త యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, ఉన్నతి, సీఐఎఫ్, సీడ్ క్యాపిటల్ వంటి పథకాల కింద మహిళలకు ఇచ్చే రుణాలు నేరుగా వారికే చేరేలా చూడటం దీని ముఖ్య

## నక్కతోక తొక్కిన రాజు యాదవ్.. ఏకంగా 12 మద్యం షాపులు దక్కాయ్..

**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** తెలంగాణలో లిక్కర్ టెండర్ల డ్రా ముగిసింది. కొత్త షాపులు డిసెంబర్ 1 నుంచి ప్రారంభం కానున్నాయి. అయితే 19 షాపులకు మాత్రం మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చింది ఎక్సైజ్ శాఖ. అక్టోబర్ 28 నుంచి నవంబర్ 1 వరకు దరఖాస్తుల స్వీకరించి.. నవంబర్ 3న డ్రా తీయనున్నారు అధికారులు. తెలంగాణలో మద్యం షాపులకు లక్కీడ్రా పూర్తయింది. జిల్లాల వారిగా మద్యం షాపులకు డ్రా నిర్వహించారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో లక్కీ డ్రాలు నిర్వహించారు. రాష్ట్రంలో మొత్తం 2620 మద్యం షాపులకు లాటరీ పద్ధతిలో విన్నర్స్‌ను ప్రకటించారు. 19మద్యం షాపులకు లక్కీ డ్రా నిలిపివేశారు. 19 షాపులకు సింగిల్ డిజిట్ స్థాయిలో టెండర్లు రావడంతో డ్రా ఆపేశారు. మొత్తం 2వేల 601షాపులకు డ్రా ప్రక్రియ ముగిసింది. పాత షాపుల ఓనర్లకు స్టాక్ క్లియరెన్స్ కోసం నెల రోజుల సమయం ఇచ్చారు. డిసెంబర్1 నుంచి కొత్తగా షాపులు దక్కించుకున్న వారి చేతికి వైన్ షాపులువెళ్లనున్నాయి. సంగారెడ్డి జిల్లాలో రాజు యాదవ్ అనే వ్యక్తి సిండికేట్‌లో 171 మద్యం దుకాణాలకు దరఖాస్తులు వేయగా 12 షాపులు దక్కించుకున్నారు. తన స్నేహితులతో కలిసి బృందావన్ పేరుతో మెదక్, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని 171 మద్యం దుకాణాలకు దరఖాస్తులు వేసి 5కోట్ల 13లక్షలు టెండర్లకు చెల్లించారు. పలు జిల్లాల్లోనూ పదుల సంఖ్యలో దరఖాస్తులు వేశారు. అయితే ఈసారి ఫీజు చెల్లింపుతో దరఖాస్తుల సంఖ్య తగ్గిందంటున్నారు వ్యాపారులు.రాష్ట్ర వ్యాప్తంగా 2వేల 620 దుకాణాలకు 95వేల 137 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దరఖాస్తుకు ప్రభుత్వం రూ. 3 లక్షల నాన్-రిఫండబుల్ ఫీజును వసూలు చేసింది. దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.2వేల 854 కోట్ల ఆదాయం వచ్చింది.

# అసైన్డ్ భూముల ఫ్రీహోల్డ్ పై కసరత్తు

ప్రభుత్వం కీలక నిర్ణయం

**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది అసైన్డ్ భూముల ఫ్రీహోల్డ్ పై ఉన్న నిషేధం తొలిగింపు దిశగా కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు త్వరలోనే అధికారిక నిర్ణయం తీసుకోనుంది. అతి త్వరలో రాష్ట్ర ప్రజలకు తీపి కబురు చెబుతామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. ఈ మేరకు మంత్రివర్గ ఉప సంఘం కీలక అంశాల పైన చర్చించింది. భూ కేటాయింపు విధానంలోనూ మార్పుల దిశగా సిఫార్సులు సిద్ధమవుతన్నాయి. ఇక నుంచి లీజు ప్రాతిపదికనే కేటాయింపులు చేయాలని డిసైడ్ అయ్యారు. భూ కేటాయింపులు.. వివాదాల పైన ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం కీలక అంశాల పైన ఒక నిర్ణయానికి వచ్చింది. మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, పయ్యావుల కేశవ్, పి.నారాయణ, కె.పార్థ సారథి భేటీ అయి ఈ అంశాల పైన చర్చించారు. ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల చట్టం-1977లో చేసిన చట్టసవరణ, నిబంధనలకు లోబడి ఉన్న భూములకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలని రెవెన్యూ శాఖ ప్రతిపాదించింది. నిబంధనలు ఉల్లంఘించిన కేసుల్లో అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరింది. అలాగే జిల్లా స్థాయి కమిటీలు ఇచ్చిన నివేదికల్లోని పలు అంశాలపై కూడా కీలక ప్రతిపాదనలు చేసింది. వాటన్నిటికీ ఉపసంఘం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.




అయితే ఫ్రీహోల్డ్ కింద కొన్ని రకాల భూములను అనుమతించకూడదని ఆ శాఖ చేసిన ప్రతిపాదనలపై వచ్చే సమావేశంలో చర్చించి అధికారికంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రులు నిర్ణయించినట్లు సమాచారం. అదే విధంగా అసైన్డ్ భూమి కేటాయించి 20 ఏళ్లు పూర్తయి, లబ్ధిదారుల చేతుల్లోనే భూమి ఉంటే వాటిని నిషేధ జాబితా 22ఏ నుంచి తొలగించాలని, ఆ తర్వాత రైతులకు ఆ భూములపై శాశ్వత హక్కులు కల్పించాలని వైసీపీ ప్రభుత్వం 2023లో అసైన్డ్ చట్టాన్ని సవరించింది. ఈ విధానం అమలుకు 2023 డిసెంబరులో జీవో 596 తీసుకొచ్చింది. అయితే నాటి ప్రభుత్వ పెద్దలు, వైసీపీ నేతలు కుమ్మక్కై.. 13.59 లక్షల ఎకరాలను ఫ్రీహోల్డ్ చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే విచారణ చేయించింది. జగన్ సర్కారు 5.74 లక్షల ఎకరాలను అక్రమంగా, చట్టవిరుద్ధంగా నిషేధ బాబితా నుంచి తీసేసినట్లు తేలింది. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకుని గత ఏడాది ఆగస్టులోనే ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై నిషేధం విధించింది. వీలైనంత త్వరగా ఫ్రీహోల్డ్ భూములపై నివేదిక ఇవ్వాలనే ముఖ్యమంత్రి ఆదేశాలతో జీవో 596 మార్గదర్శకాల ప్రకారం అర్హత సాధించిన 7.85 లక్షల ఎకరాల భూమిని ఫ్రీహోల్డ్‌కు అనుమతి రెవెన్యూ శాఖ తాజాగా ప్రతిపాదించింది. భూమి లబ్ధిదారు చేతిలోనే ఉండి సాగు చేసుకుంటుంటే.. అలాంటి వాస్తవికమైన కేసుల్లో ఫ్రీహోల్డ్ జరిగేలా చూడాలని సూచించింది. ఇందుకు మంత్రులు సానుకూలంగా స్పందించారు. నిబంధనలకు విరుద్ధంగా నిషేధ జాబితా నుంచి తొలగించిన 5.74 లక్షల ఎకరాల భూములను తిరిగి 22ఏలో చేర్చాలన్న ప్రతిపాదనను కూడా సబ్‌కమిటీ ఆమోదించింది. అలాగే పరిశ్రమలు, కంపెనీలు, సంస్థలు మొదలైనవాటికి ఇకపై లీజు ప్రాతిపదికనే కేటాయించాల్సిందిగా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని నిర్ణయించింది.

# రెండేళ్లు అయిపోయాయి.. ఇంకో మూడేళ్లలో చేసేది ఏమీ ఉండదు

-మొదటిపేజీ తరువాయి

మూడేళ్లలో కూడా వీళ్లు చేసేది ఏమీ ఉండదని కేటీఆర్ విమర్శించారు. శంషాబాద్‌లో బీఆర్ఎస్ మైనార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ షాదీ ముబారక్ వంటి పథకాన్ని ప్రవేశపెట్టారు.. షాదీ ముబారక్ కింద రూ.లక్ష ఇస్తే.. మేం అంతకంటే ఎక్కువ ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌కుగా చూస్తోందని ఆరోపించారు.

**పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు..**

మైనార్టీ స్కూళ్లను కేసీఆర్ ప్రారంభించారని.. మైనార్టీ స్కూల్స్‌తో ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు అవుతున్నారన్నారు. నాలుగు ఉన్న మెడికల్ కాలేజీలు కేసీఆర్ 34కు పెంచారాని.. విద్యార్థులకు 20 లక్షల స్కాలర్‌షిప్ ఇచ్చారని.. పదేళ్లలో ఎన్నో పనులు చేశారన్నారు. మేం కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చని.. కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదన్నారు. తెలంగాణలో 45 లక్షల మంది ముస్లింలు ఉన్నారని.. కేసీఆర్ హయాంలో ఒక్కొక్కరిపై రూ.5వేల ఖర్చు చేశారని. ఇది అన్ని రాష్ట్రాల కంటే చాలా ఎక్కువ అని తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం అత్యధికంగా ఖర్చు చేసింది కేసీఆరేనని.. ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు.. కానీ ఇక్కడ చెప్పరన్నారు.

**తెలంగాణ బుల్డోజర్ రాజ్యంపై రాహుల్ ఎందుకు సైలైంట్‌గా ఉన్నడు?**

బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శించారని.. ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు. హైడ్రాపై రాహుల్ గాంధీ సైలెంట్‌గా ఉన్నారని.. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు మరో తొమ్మిది మంది ఎమ్మెల్యే పార్టీ మారారని.. మీరు ఏ పార్టీలో ఉన్నారని వారిని అడగండి.. వాళ్లు సమాధానం చెప్పలేదన్నారు. ఇదే విషయంపై ఒకసారి జర్నలిస్టు కడియం శ్రీహరిని ప్రశ్నిస్తే.. ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నా అని సమాధానం చెప్పారు.. ఇది వాళ్ల పరిస్థితి అంటూ గుర్తు



చేశారు. సీఎం అవుతానని రేవంత్ రెడ్డి కూడా అనుకోలేదని.. ఒక యువకుడు మంచి రీల్ చేశాడని.. ఈ రెండేళ్లలో రేవంత్ రెడ్డి ఏం చేశారని అడిగితే.. ఆయన చేసింది ఒక్కటే కేసీఆర్ పేరు తీయడం.. కేసీఆర్‌ను గుర్తు చేసుకోవడం అంతేనన్నారు.

**బహిరంగంగానే చెబుతున్నడు..**

మోదీ స్కూల్లో చదివానని.. చంద్రబాబు కాలేజీకి వెళ్లానని.. రాహుల్ దగ్గర ఉద్యోగం చేస్తున్నానని రేవంత్ బహిరంగంగానే చెబుతున్నారని.. చౌకీదార్ చోర్ అని రాహుల్ అంటే.. రేవంత్ రెడ్డి కాదు కాదు.. ఆయన నా పెద్దన్న అని చెబుతున్నాడన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు సంస్థలు అని విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని.. ఒక సంవత్సరం క్రితం పొంగులేటి ఇంటిపై ఈడీకి రైడ్స్ అయ్యాయని.. ఒకటి కాదు రెండు రోజులు రైడ్స్ అయ్యాయని గుర్తు చేశారు. నోట్లు లెక్కపెట్టే మెషిన్‌లను లోపలికి తీసుకెళ్లిన దృశ్యాలు అంతా చూశారని. అంత జరిగిన తర్వాత ఏమైంది.. ఏమీ కాలేదు.. అంతా సైలెంట్ అంటూ విమర్శించారు. రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తాచయని.. బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతకు లాభం చేకూరుస్తారనవి ఆరోపించారు.

**మోదీ చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాల కంటే.. రేవంత్ త్వరగా అమలు చేస్తడు : కేటీఆర్**

కేంద్రంలోని మోదీ సర్కారు తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే త్వరగా తెలంగాణలో రేవంత్‌రెడ్డి అమలు చేస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బడే భాయ్ కోసం రేవంత్ రెడ్డి చేసిన పని ఇదేనని.. ఇక్కడ నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. కాంగ్రెస్-బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వం ఇది అంటూ విమర్శించారు. శంషాబాద్‌లో బీఆర్ఎస్ మైనార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారెంటీలు వంద గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పారని.. తులం బంగారం ఇస్తాం.. యువతులకు రూ.2500 ఇస్తాం.. వృద్ధులకు రూ.4వేలు పెన్షన్ ఇస్తామని అరచేతిలో స్వర్గం చూపించారని విమర్శించారు.

అదేదో సినిమాలో కోడిని వేలాడదీసి దాన్నే చికెన్ అనుకోమన్నట్లు.. ఇక్కడ కూడా అన్ని చెప్పారని.. కానీ ఒక్కటి కూడా అమలు చేయట్లేదని విమర్శించారు. మైనార్టీ విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి కాంగ్రెస్ మాట తప్పిందని.. కేసీఆర్ ఇచ్చిన పథకాలను కూడా ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసిందని మండిపడ్డారు. 2018లో ఎన్నికలు గెలిచిన తర్వాత మహమూద్ అలీని కేసీఆర్ డిప్యూటీ సీఎంని చేశారని.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ లేరని.. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలోనైనా ఒక్క మైనార్టీ లీడర్‌ను కూడా ఎన్నుకోలేదని ధ్వజమెత్తారు. షబ్బీర్ అలీ, అజారుద్దీన్ లాంటి వారు కూడా కాంగ్రెస్‌కు కనిపించట్లేదా..? అంటూ నిలదీశారు.

ఎమ్మెల్సీ ఇచ్చినట్లే ఇచ్చి అజారుద్దీన్‌ను పక్కన పెట్టేశారని.. క్రికెట్‌లో అజారుద్దీన్ కట్ షాట్‌లు కొడితే.. ఇక్కడ అజారుద్దీన్‌నే రేవంత్ రెడ్డి కట్ చేసేశారని.. రెండేళ్లలో ఏం చేశారని నిలదీస్తే వాళ్లు చెప్పేది ఒక్కటే ఒక్కటి.. అది ఫ్రీ బస్ మాత్రమేనన్నారు. మహిళలకు ఫ్రీ బస్ అంటారు.. పురుషులకు టికెట్ రేట్ డబుల్ చేశారని ఆరోపించారు. ఇలాంటి మైనార్టీ సమావేశాలు ప్రతి జిల్లాలో జరగాల్సిన అవసరం ఉందని.. తెలంగాణలో కేసీఆర్ మరోసారి రావాల్సిన అవసరం ఉందన్నారు. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు జరుగనున్నాయని.. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు మైనార్టీలంతా కలిసి రావాలని కోరారు. జూబ్లీహిల్స్‌లో గెలుపు ఖాయమైందని.. కానీ మెజార్టీ ఎంత అన్నదే తేలాలన్నారు.

# రేవంత్ రెడ్డి.. ఆటో డ్రైవర్లు అంటే ఎందుకు అంత చిన్న చూపు

**హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఆటో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ రేవంత్ రెడ్డి అమలు చేయలేదని మండిపడ్డారు. ఆటో కార్మికులకు బాకీ పడిన రూ.24 వేలు ఎంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీని నెరవేరుస్తారని చెప్పారు. కోకాపేటలోని తన నివాసం నుంచి ఎర్రగడ్డకు, అక్కడి నుంచి తెలంగాణ భవన్ వరకు హరీశ్ రావు ఆటోలో ప్రయాణించారు. అనంతరం మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు. రైతులు, చిరు ఉద్యోగులు, మహిళలు, ఆటో డ్రైవర్లు కావచ్చు.. అందరూ ఆవేదనలో ఉన్నారు. ఆటో డ్రైవర్ల పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉంది. పేరుకి ఉచిత బస్సు అన్నారు, మహిళలకు ఫ్రీ అన్నారు. మొగోళ్ళకి డబల్ టికెట్ కొడుతున్నారు. టికెట్ రేట్లు పెంచి కుటుంబం మీద భారం వేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదుసార్లు బస్ చార్జీలు పెంచింది. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్‌కి వచ్చి సినిమా నటులకంటే ఎక్కువ యాక్టింగ్ చేశారు. చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో మెట్ల మీద కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారు. నిరుద్యోగులను వాడుకొని ఓట్లు, డబ్బులు తీసుకొని.. నిరుద్యోగ యువతీ యువకులను వదిలేశారు. నాడు రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి ఇదే యూసఫ్‌గూడా జూబ్లీహిల్స్‌లో ఆటో ఎక్కి ఆటో కార్మికులకు అరచేతిలో వైకుంఠం చూపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.12 వేలు ఇస్తామని చెప్పారు. ఆటోనగర్, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఆటోనగర్ అసలే లేదు. ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచుతామని పత్తా లేదు. ఇస్తామన్న రూ.12 వేలకి దిక్కు లేదు. రాష్ట్రంలో ఉన్న 5 నుంచి 6 లక్షల ఆటోలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్క ఆటోకు రూ.24 వేలు బాకీ పడింది. ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు వాటాల కోసం




తన్నుకుంటున్నారు. వాటికోసం పైసలు ఉన్నాయి. కానీ ఆటో కార్మికులకు నెలకు రూ.1000 ఇవ్వడానికి లేవా?. రేవంత్ రెడ్డి నెల నెల మూటలు మోస్తూ ఢిల్లీకి కప్పం కడుతున్నాడు. ఆటో డ్రైవర్లు అంటే ఎందుకు అంత చిన్న చూపు. లక్ష కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తున్నాం, లక్ష కోట్లతో ఫోర్త్ సిటీ నిర్మిస్తానంటున్నావు. కానీ ఆటో డ్రైవర్లకు నెలకు రూ.1000 ఇవ్వలేవా రేవంత్ రెడ్డి?. రాహుల్ గాంధీ.. ఓట్ల కోసం ఆటో ఎక్కి తిరిగావు. ఇప్పుడు ఆటో కార్మికుల కష్టాలు పట్టవా?. మరోసారి రాహుల్ గాంధీ హైదరాబాద్ వస్తే శంషాబాద్‌లో ఆటోలతో నిరసన తెలుపుతాం. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆటో కార్మికుల బాధ తెలవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. వెంటనే బాకీ పడ్డ రూ.24 వేలు ప్రతి ఆటో డ్రైవర్‌కి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. మొత్తం ఆటో కార్మికులకు రెండేండ్ల బాకీ చెల్లించినా రూ.1500 కోట్లు అవుతుంది. రూ.3 లక్షలు ఫీజు పెంచితే మద్యం టెండర్లపై రూ.3 వేల కోట్లు ప్రభుత్వానికి వచ్చాయి. అందులో నుంచి రూ.1500 కోట్లు ఆటో కార్మికులకు ఇచ్చి వారిని కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటివరకు 161 మంది ఆటో కార్మికులు చనిపోయారు. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఇవ్వాలి. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తాం. ఆటో కార్మికులు ఎవరూ చనిపోవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. తప్పకుండా మిమ్మల్ని కాపాడుకుంటాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆటో కార్మికులు ఎక్కడ ఉన్నా కాంగ్రెస్‌ని ఓడించేలా పనిచేయండి. ప్రతి ఆటో అన్న రెండు ఫోన్లు చేసి మీ బంధుమిత్రులకు జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌కి ఓటు వేయాలని చెప్పండి. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓడిపోతే కనీసం రేవంత్ రెడ్డికి బుద్ధి వస్తుంది. ఆటో కార్మికులకు ఇస్తానన్న హామీలు నెరవేరుస్తాడు. రేవంత్ రెడ్డి గురువు ఆంధ్రప్రదేశ్‌లో ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు ఇస్తున్నారు. రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లందరికీ బీఆర్ఎస్ పార్టీ మద్దతుగా ఉంది. అసెంబ్లీలో ఆటో డ్రైవర్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి అసెంబ్లీని స్తంభింపజేస్తాం. కేసీఆర్ మళ్ళీ వస్తారు. ఆటో డ్రైవర్ల కష్టాలు తీరుస్తారు.' అని హరీశ్ రావు అన్నారు

# తెలుగు టెక్ ట్యూట్స్..

**కరీంనగర్ :** తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాకు చెందిన ఒక యువకుడు తన సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ కంటెంట్ క్రియేషన్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని పొందారు. గోదావరిఖనిలోని యైటింక్లైన్ కాలనీకి చెందిన సయ్యద్ హఫీజ్ కు ఏకంగా యూఏఈ గోల్డెన్ వీసా లభించింది. సింగరేణి కార్మికుడి కుటుంబం నుంచి వచ్చి, ఉన్నత విద్య చదవకపోయినా.. తన సొంత టాలెంట్ తో ఈ స్థాయికి ఎదగడం తెలంగాణ వాసులకు గర్వకారణంగా నిలిచింది. హఫీజ్ 2011లోనే 'తెలుగు టెక్ ట్యూట్స్' పేరుతో తన యూట్యూబ్ ఛానెల్‌ను ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ సుపరిచితులైన హఫీజ్.. తన వీడియోల ద్వారా డిజిటల్ స్టార్‌గా ఎదిగారు. ప్రధానంగా మొబైల్ ఫోన్లు, టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్ల గురించి సమగ్రంగా వివరిస్తారు. కొత్త ఫోన్ల అన్‌బాక్సింగ్ .. వాటి ప్రత్యేకతలు, లాభనష్టాలు, అప్‌డేట్స్‌లోని పాజిటివ్, నెగటివ్ అంశాలను ప్రజల ముందు ఆవిష్కరిస్తారు.సుమారు 1.8 మిలియన్లకు (1.79 మిలియన్లు) పైగా సబ్‌స్క్రైబర్లు కలిగి ఉన్న ఈ ఛానెల్ ద్వారా హఫీజ్ 4.2 వేలకు పైగా వీడియోలను అందించి మన్ననలు పొందారు. ప్రస్తుతం యూట్యూబ్ ద్వారా ఆయన నెలకు రూ. 2 లక్షలకు పైగా ఆదాయాన్ని పొందుతున్నారు. హఫీజ్ డిజిటల్ ప్రయాణం కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాలేదు. 2022లో ఫోర్బ్స్ ఇండియా ప్రకటించిన టాప్ 100 డిజిటల్ స్టార్స్ జాబితాలో సయ్యద్ హఫీజ్ 32వ స్థానంలో నిలిచారు. తెలుగు ప్రజలను ఆయన వీడియోలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయని ఫోర్బ్స్ తన మ్యాగజైన్‌లో కొనియాడింది.సామాజిక ప్రభావాన్ని సృష్టించగలిగిన ప్రపంచవ్యాప్తంగా 10 వేల మంది క్రియేటర్లను ఎంపిక చేసే యూఏఈ గోల్డెన్ వీసాకు హఫీజ్ అర్హత సాధించడం ఎంతో గొప్ప విషయం. సాధారణంగా రెండేళ్ల వీసాకే రూ. 4 కోట్లకు పైగా ఖర్చయ్యే చోట.. హఫీజ్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు పదేళ్లపాటు ఉచితంగా యూఏఈలో నివసించేందుకు.. అక్కడ ఉద్యోగం లేదా వ్యాపారం చేసుకునేందుకు ఈ వీసా అవకాశం కల్పిస్తుంది. అంటే దాదాపు హఫీజ్‌కు పరోక్షంగా రూ.40 కోట్ల వరకు ఆదా అయింది. ఈ అరుదైన అవకాశం దక్కడంపై సయ్యద్ హఫీజ్ ను సదాశివ ఫౌండేషన్ శాలువాలతో సన్మానించారు. హఫీజ్ సాధించిన ఈ అంతర్జాతీయ విజయం తెలుగు యువతకు ఒక స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలుస్తుందన్నారు.

## మొంథా తుపాను ఎఫెక్ట్.. తెలంగాణలో అత్యంత భారీ వర్షాలు

**హైదరాబాద్** మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రానికి మరో మూడు రోజులు అత్యంత భారీ వర్ష సూచన ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం మొంథా తుపానుగా మారిందని తెలిపారు. మొంథా తుపాను కాకినాడకి 570 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 600 కిలోమీటర్ల పరిధిలో కేంద్రీకృతం అయిందని చెప్పుకొచ్చారు. రేపు(మంగళవారం) ఈ తుపాను ఉత్తర వాయవ్య దిశలో కదిలి తీవ్ర తుపానుగా మారనుందని పేర్కొన్నారు. ఈ తీవ్ర తుపాను మంగళవారం రాత్రి, లేదా ఎల్లుండి(బుధవారం) ఉదయంలోగా మచిలీపట్నం, కళింగపట్నం ఇంచుమించు.. కోస్తా ఆంధ్రప్రాంతంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు. తుపాను తీరం దాటే సమయంలో 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించారు. తుపాను ప్రభావంతో ఈరోజు(సోమవారం) నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉండే అవకాశాలు ఉన్నాయని వివరించారు. మిగతా అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు. మంగళవారం, బుధవారం భారీ నుంచి అతి భారీ వర్ష సూచన ఉండే అవకాశం ఉందని వివరించారు. మంగళవారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు ప్రకటించారు. మంగళవారం 19 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని వెల్లడించారు. బుధవారం ఆదిలాబాద్, కొమరం భీమ్, ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు అత్యంత భారీ వర్ష సూచన ఉంటుందని తెలిపారు. తుపాను దృష్ట్యా ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని ప్రకటించారు. అలాగే, ఎల్లుండి బుధవారం నిర్మల్, మంచిర్యాల, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు భారీ వర్ష సూచన ఉండే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## తెలంగాణలో గన్ కల్చర్ పెరుగుతోంది



**హైదరాబాద్:** రాష్ట్రంలో రైతుల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోందని తెలంగాణ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం రైతులకు బేడీలు వేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల కాళ్లు పట్టుకునే దుస్థితికి తీసుకొచ్చిందన్నారు. రైతులు పండించిన పంటను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని అమ్మలేని స్థితిలో ఉన్నారని చెప్పారు. "పదవీవిరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు బెనిఫిట్స్, పింఛన్ ఇవ్వడం లేదు. రెండేళ్ల నుంచి బెనిఫిట్స్ రావడం లేదని ముఖ్యమంత్రికి లేఖ రాశా. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఉద్యోగులు, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది. రాష్ట్రంలో గన్ కల్చర్ పెరుగుతోంది. సాధారణ వ్యక్తికే కాదు.. పోలీసులకే రక్షణ లేకుండా పోయింది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. రౌడీ షీటర్లపై కేసులు ఎత్తివేస్తుంది. వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుంది. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రతలను దెబ్బతీస్తోంది" అని రామచందర్‌రావు ఆరోపించారు.

**జూబ్లీహిల్స్‌లో పోటీ మజ్లిస్- భాజపా మధ్యే**

రాబోయే రోజుల్లో భాజపా విజయానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నాంది కావాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఉప ఎన్నికపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, శక్తి కేంద్ర ఇన్‌ఛార్జులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. "జూబ్లీహిల్స్‌లో మజ్లిస్-భాజపా మధ్యే పోటీ ఉంటుంది. ప్రజలు భాజపాకు ఓటేయకుంటే మజ్లిస్ సీట్లు 8 అవుతాయి. ఆ పార్టీని ఆపాలంటే భాజపాను గెలిపించాలి. జూబ్లీహిల్స్‌కు కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి చేసిందేమీ లేదు. భాజపాను గెలిపించాలనే ఆలోచనలో ప్రజలు ఉన్నారు" అని రామచందర్‌రావు అన్నారు.

## ఫుల్ జోష్‌లో కేసీఆర్

-మొదటిపేజీ తరువాయి



రాజకీయ పరిణామాలపై ఆరా తీయడంతో పాటు తన దృష్టికి వచ్చిన అంశాలను కూడా ప్రస్తావించారట. చాలా రోజుల తర్వాత తమ అధినేత అంత యాక్టీవ్‌గా..అధికారంలో ఉన్నంత జోష్‌లో కనిపించడంతో బీఆర్ఎస్ నేతలు హ్యాపీ అయిపోతున్నారు.ఇక ఈ సమావేశంలో కేసీఆర్ మాట్లాడిన మాటలు, ఇచ్చిన భరోసా గులాబీ నేతల్లో నూతన ఉత్తేజం నిపిందట. రెండేళ్లు కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజలు విసిగిపోయారని, ఇచ్చిన ఒక్క హామీని కూడా సరిగ్గా నెరవేర్చలేదని, జనానికి కాంగ్రెస్ సర్కార్‌పై నమ్మకం పోయిందని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు కేసీఆర్. ఇదే సమయంలో వచ్చే రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తామని అధినేత కేసీఆర్ నమ్మకంగా చెప్పడం బీఆర్ఎస్ నేతలకు బూస్టప్ ఇచ్చిందట.

**మళ్లీ ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టబోతున్న సార్..**

ఫాంహౌస్ మీటింగ్‌లో గులాబీ బాస్ మాట తీరును గమనించిన కారు పార్టీ లీడర్లు..సార్ మళ్లీ ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టబోతున్నారని అంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కేసీఆర్ ఒక సభలో పాల్గొంటారని అంటున్నారు. ఇక ఇక్కడి నుంచి మునుపటిలా యాక్టీవ్ కాబోతున్నారట. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది కాబట్టి..ఇప్పటినుంచే ప్రత్యేక కార్యాచరణతో మందుకెళ్లాలని కేసీఆర్ డిసైడ్ అయినట్లు తెలంగాణ భవన్ వర్గాల టాక్. ఈ క్రమంలోనే ఇకపై కేసీఆర్ రెగ్యులర్‌గా తెలంగాణ భవన్‌కు రానున్నట్లు తెలుస్తోంది. పార్టీ లీడర్లతో వరుస సమావేశాలు, కార్యకర్తల మీటింగ్‌లు, ప్రజా సమస్యలపై కార్యాచరణ రూపొందించడం వంటి యాక్టివిటీతో గులాబీ దళపతి బిజీ బిజీగా గడపనున్నారని ముఖ్య నేతలు చెబుతున్నారు.పరిస్థితులను బట్టి జిల్లాల పర్యటనలకు వెళ్లేందుకు కూడా ఆయన ప్లాన్ చేస్తున్నారట. ఇదే గనుక జరిగితే బీఆర్ఎస్ పార్టీలో మునుపటి జోష్ వస్తుందని, మళ్లీ వచ్చే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చేందుకు ఎంతో యూజ్ అవుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఏదైనా సార్ ఫుల్ యాక్టీవ్‌గా కనిపించడంతో లీడర్లకు తిరిగి అధికారంలోకి వచ్చినంత ఆనందం కలిగిందని అంటున్నారు.

# సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కర్నాటి మనోహర్‌ని సన్మానించిన బిఎస్ రాములు



**గ్లోబ్ న్యూస్ 24/7 మహేశ్వరం అక్టోబర్ 26** హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పుస్తకవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ బిక్కి కృష్ణ గారు ముఖ్య అతిథులు పద్మశాలి ముద్దుబిడ్డ రచయిత తెలంగాణ ఉద్యమకారుడు సంగిశెట్టి శ్రీనివాస్ గారు పుస్తక రచయిత పెద్దలు మా పద్మశాలి ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ చైర్పర్సన్ తొలిదశ మలిదశ ఉద్యమకారులు పెద్దలు బిఎస్ రాములు గారు రచించిన పుస్తకవిష్కరణ కార్యక్రమం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగినది మరియు యువ రచయిత్రి మామిడిపల్లి ఇంద్రాణి గారు రచించిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని పెద్దలు తెలంగాణ ఉద్యమకారులు అలుపెరుగని యోధుడు ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించిన వీరుడు రచయిత ఎన్నో అవార్డులు రివార్డులు పొందిన బిఎస్ రాములు గారు అని చెప్పడానికి హర్షిస్తున్నాను గర్విస్తున్నాను సంతోషిస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను పెద్దలు బిఎస్ రాములు గారి సువర్ణ హస్తములచే నాకు సన్మానించడం జరిగిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను ఎందుకనగా పెద్దలు బిఎస్ రాములు గారు ఆయన సాహితీవేత్త శతాబ్ది గ్రంథకర్త యుగపురుషుడు ఎన్నో గ్రంధాలు రచించి ఎందరికో జ్ఞానాన్ని ఇచ్చి మరెందరును సన్మార్గంలో నడిపించిన రాములన్న గారి హస్తములచే సన్మానం పొందినందుకు ఆ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పెద్దలు రచయితలు కవులు కళాకారులు ఉద్యమకారులు మేధావులు వీరందరి యొక్క సమీక్షంలో మహిళా రచయితలు మహిళా మేధావులు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు వీరందరి యొక్క ఆధ్వర్యంలో నేను సన్మానం పొందడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తా ఉన్నాను రాములన్న గారు మీరు ఎప్పటి?

# ఆటో డ్రైవర్లకు అండగా బిఆర్ఎస్ పార్టీ

**ప్రజా పాలన, ఇందిరమ్మ రాజ్యంలో ఆటో డ్రైవర్ల జీవితాలు ఆగమైనవి..**

**మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే.**





**శ్రీ పాల్ గ్లోబ్ న్యూస్24/7 చేవెళ్ల నియోజకవర్గంలి** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ. కేటీఆర్ గారి ఆదేశానుసారం ఆటో డ్రైవర్లకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఆటో డ్రైవర్ల సమస్యలను తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గము సోమాజిగూడ డివిజన్లో ఎమ్మెల్సీ శ్రీ. నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే శ్రీ. రోహిత్ రెడ్డి మరియు . ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కలిసి ఆటో డ్రైవర్లకు సంఘీభావంగా ఆటోలో ప్రయాణం చేసిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా వారు ఆటో డ్రైవర్లతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ...

రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే ఆటో డ్రైవర్ల జీవితాల్లో వెలుగులు ఏమో కానీ జీవితాలు చీకటి అయ్యాయని,.. %జువీ×% లు కట్టలేక, ఇంటిని నడపలేక ఆటో డ్రైవర్ల జీవితాలు చాలా దుర్భర స్థితిలో ఉన్నాయి అని అన్నారు. రెండేండ్ల కాంగ్రెస్ పరిపాలన లో కుటుంబాలను పోషించుకోలేక 161 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు వారికీ 5,00,000 ఇస్తామని ప్రభుత్వం అన్నది.. ఇప్పటి వరకు ఒక్కరికి కుడా ఇవ్వలేదు. కాంగ్రె పార్టీ వచ్చాక మా జీవితాలు చాలా దుర్భర స్థితిలో ఉన్నాయని ఆటో డ్రైవర్లు అన్నారు అని తెలిపారు. ఆటోలో ప్రయాణం చేస్తూ డ్రైవర్ల కష్టాలు తెలుసుకుంతుంటే కంటికి దుఃఖం వచ్చింది. వారు కుడా దుఃఖంతో వారి బాధలు చెప్పుకున్నారన్నారు.

గత కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు రోజువారి ఖర్చులు పోను వెయ్యి నుండి 1200 సంపాదించే వారమని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రోజు కనీసం 500 కూడా సంపాదించలేకపోతున్నామని ఆటో డ్రైవర్లు వాపోయారు అని తెలిపారు

ఇప్పటికే చాలి చాలని సంపాదన తో ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతుంటే చలాన్ల పేరుతొ పోలీసులు ఇబ్బంది పెడుతున్నారన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు పథకం తీసుకొచ్చింది దానికి మేము వ్యతిరేకం కాదు కానీ ఆ పథకం తీసుకొచ్చినప్పుడు దానివల్ల ఇతర ఏ వర్గమైనా ఇబ్బందులు పడుతుందా లేదా అనేది ఈ ప్రభుత్వం అంచనా వేయలేకపోయింది అని అన్నారు.,.. పర్యావసానముగా ఆటో డ్రైవర్లు వారి రోజువారి జీవితం గడుపుకోలేని దుర్భర స్థితిలోకి వెళ్లిపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆటోడ్రైవర్లకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు, సంక్షేమ బోర్డు ఏర్పాటు మరియు ఆటోనగర్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు అని తెలియజేస్తూ...సంవత్సరానికి 12,000 చొప్పున రెండేండ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ లకు 24,000 బాకీ పడ్డది అని అన్నారు.

ఈ కాంగ్రెస్ ప్రభుత్వము మొద్దు నిద్ర వీడి ఆటో డ్రైవర్లకు ఇప్పటివరకు బాకీ పడ్డ 24,000 వెంటనే ఇవ్వాలి అని,. అదేవిదంగా

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, ఆటో నగర్ నిర్మించాలి అని,

చనిపోయిన ఆటో డ్రైవర్లకు 5,00,000 లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు.

# నరసింహకుంట అలుగు ఎత్తు తగ్గించాలి మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్,



**గ్లోబ్ న్యూస్ 24/7 మహేశ్వరం అక్టోబర్ 27** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ అధ్యక్షులు యదీష్ మాట్లాడుతూ...శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామ పరిధిలో గల నరసింహకుంట (ఐడి నెంబర్. 2385) వద్ద కొందరు వ్యక్తులు అలుగు ఎత్తు పెంచడంతో, వర్షాకాలంలో ఎఫ్ టి ఎల్ స్థాయిని మించి నీరు నిల్వ అవుతూ, ఔటర్ రింగ్ రోడ్ ( ఔటర్ రింగ్ రోడ్) ఎగ్జిట్ నెంబర్.15 వద్ద నీటి మునక సమస్య ఏర్పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.సాధారణ వర్షాలకు కూడా కుంట నిండిపోవడంతో,వరదనీరు రహదారిపై నిలిచి పాదచారులు,వాహనదారులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇది ప్రజల భద్రతకు ముప్పుగా మారిందని పేర్కొన్నారు.నరసింహకుంట అలుగు ఎత్తును పూర్వస్థితికి తగ్గించి,నీరు సాఫీగా బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్ఎండిఏ కమిషనర్ ని గ్రామస్థులు సవినయంగా కోరారు.ఈ విజ్ఞప్తిని మాజీ సర్పంచులు మరియుగోల్కొండ దగ్గరలోని ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ 15 వద్ద వర్షాల వల్ల గత కొన్ని నెలలుగా నీరు నిలువ ఉండడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారిందనీ..... రాకపోకలకు అంతరాయం కలుగుతుందనీ..... వర్షం నీరు నిలవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి అని.... తక్షణమే చర్య తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని మహేశ్వరం బిజెపి మండల అధ్యక్షులు టి. యాదేశ్ మరియు రాష్ట్ర యువమోర్చా నాయకులు కుండే వెంకటేష్ కలిసి సమస్య వివరించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి బొమ్మ దేవేందర్, మహేందర్ బాబు.... చిన్న గోల్కొండ అనంత, వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిటీసీ రవి,పెద్దగోల్కొండ గ్రామ ప్రజలు సంయుక్తంగా సమర్పించారు.

## అదృష్టం అంటే ఇది కాదా!

**మద్యం దుకాణాల లక్కీ డ్రా లో సత్తా చాటిన మహిళ...**

**గుర్రాల హారిక లక్ష్మణ చందా, పొనకల్ గ్రామాల్లో రెండు మద్యం దుకాణాలకు టెండర్లు**



గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :- నిర్మల్ జిల్లాలో అదృష్టం ఎవరికీ ఏలా తలుపు తడుతుందో ఎవరికీ తెలియదు. మద్యం దుకాణాల టెండర్ల కోసం ప్రభుత్వం లక్కీ డ్రాను నిర్వహించింది. మద్యం దుకాణాలను దక్కించుకోవడం కోసం ఒక్కొక్కరు పదేసి దరఖాస్తులు చేసిన కూడా లక్కీ డ్రాలో ఒక్క మద్యం దుకాణం కూడా రాకపోవడంతో దుఃఖంతో వెనుదిరిగినవారు ఎందరో ఉన్నారు. కానీ ఓ మహిళ మద్యం దుకాణం కోసం చేసిన దరఖాస్తులకు గాను లక్కీ డ్రా లో ఒకే మహిళకు రెండు మద్యం దుకాణాలు వచ్చాయి. వివరాల్లోకి వెళితే.. నిర్మల్ జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్న గుర్రాల హారిక లక్ష్మణ చందా, పొనకల్ గ్రామాల్లో రెండు మద్యం దుకాణాలకు టెండర్లు వేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రా లో ఆమెకు రెండు మద్యం దుకాణాలు దక్కించుకున్నది. అదృష్టం అంటే ఇలా ఉండాలి అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## నిర్మల్ జిల్లా కేంద్రంలో విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

**పీజీ కాలేజీ భూములు కబ్జాలకు గురికాకుండా కాపాడవలసిందిగా కోరుతున్నాం**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతున్నాం**

**నిర్మల్ జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్**



**గ్లోబ్ న్యూస్ 24/7నిర్మల్ జిల్లా ప్రతినిధి, నల్లోల్లా లక్ష్మణ్ ఆనంద్.** పీజీ కాలేజ్ ని బేస్ చేసుకుని యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ భవనంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో ఉన్న పీజీ కాలేజ్ ని బేస్ చేసుకుని నూతన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ దిగవత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేస్తానన్న యూనివర్సిటీని ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మల్ జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లాలో ఉన్నంత విద్య లేక దూర ప్రాంతాలకు వెళ్లలేక మధ్యలోనే విద్యను ఆపేసే పరిస్థితి ఏర్పడుతుంది కావున జ్ఞాన సరస్వతి పేరిట నిర్మల్ జిల్లా కేంద్రంగా విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయాలని యూనివర్సిటీ ఏర్పాటయితే యువతకు ఉన్నంత విద్య అందుబాటులో ఉంటుందని స్థానికంగానే ఉన్నంత విద్యను అభ్యసించే అవకాశం ఉంటుంది కావున యూనివర్సిటీ ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేస్తున్నాం లేనియెడల దశలవారీగా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దిగాంబర్ సింగారి వెంకటేష్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కైలాస్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నం శివాజీ గౌడ్ జస్వంత్, రాకేష్, కార్తీక్, రాజు, రంజిత్ కుమార్, రవి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు


## జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరణ



**గ్లోబ్ న్యూస్ 24/7సిటీ ఇంచార్జి. అనిలకుమార్.** మానవేంద్రనాథ్ రాయ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.నేలపాడులోని రాష్ట్ర హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆయనతో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయించారు.జస్టిస్ మానవేంద్ర రాయ్ స్వస్థలం ఉమ్మడి విజయనగరం జిల్లా పార్వతీపురం.న్యాయవిద్య అభ్యసించిన తదుపరి 2002 లో జిల్లా జడ్జి క్యాడర్లో నియమితులై వీరు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో న్యాయ సేవలు అందజేశారు.2015 జూలై నుండి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ గా మరియు 2019 జూన్ నుండి ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందజేయగా 2023 నవంబర్ లో గుజరాత్ హైకోర్టుకు బదిలీపై వెళ్లారు.గుజరాత్ హైకోర్టు నుంచి బదిలీపై సొంత రాష్ట్రానికి వచ్చిన ఆయన తిరిగి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు,అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుల

## కాంగ్రెస్ హామీలు మాటలకే పరిమితం

**మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిసబితా ఇంద్రారెడ్డి**



**శ్రీ పాల్ గ్లోబ్ న్యూస్24/7 చేవెళ్ల నియోజకవర్గం** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆమె నివాసంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అంతారం గ్రామానికి చెందిన ఆండాలుబాలన్నగౌడ్, పది మంది గ్రామస్తులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ... 22 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఐక్యంగా పనిచేసి రేవంత్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో బాకపురం రామస్వామి, బాకపురం యాదమ్మ, బేగరి శేఖర్, ఇటుకాల నర్సింలు, ఖానపురం జంగయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రూల్స్ పాటించవలసిందే సిపి సజ్జ నార్.

**చిత్రపటంలో సిపి, సజ్జనార్ జనాల రక్షకుడు.**



**గ్లోబ్ న్యూస్ అక్టోబర్ 26 ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్ మేడ్చల్ జిల్లా..** హైదరాబాద్ రౌడీ షీటర్స్ గాని, మొబైల్ చోరీలు గాని, దొంగతనాలు గాని, చైన్ సాచింగులు చేసేవారు కానీ, మీకు మీ బండికి లైసెన్స్ లేకపోయినా, ఇన్సూరెన్స్ లేకపోయినా, పొల్యూషన్ లేకపోయినా, ముగ్గురు, ముగ్గురు బండ్లపై పోయిన, హైదరాబాదులో ఉన్న కార్డు బళ్ళు చాలా వాటికి పేపర్స్ ఉండవు. ఇక అవన్నీ నడవవు తస్మాత్ జాగ్రత్త. సిపి సజ్జనార్ హెచ్చరిక.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ .

చిత్రపటంలో శ్రీశైలం గౌడ, శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి. నాయకులు కాంగ్రెస్.



**గ్లోబ్ న్యూస్ అక్టోబర్ 27, ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. మేడ్చల్ జిల్లా..... షేక్ పేట( జూబ్లీహిల్స్)** ఉప ఎన్నికల భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్, మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక వెంకటస్వామి సంయుక్తంగా ఈరోజు షేక్పేట జూబ్లీహిల్స్ లలో ప్రచార నిమిత్తం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల రాజారెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సింగారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ మండల కేంద్రం నుండి అక్రమంగా తరలిస్తున్న మొరం

**జేసీబీ లను జప్తు చేసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారాయణ**



**గ్లోబ్ న్యూస్ 24/7 ముధోల్ అక్టోబర్ 27 :-** ముధోల్ మండల కేంద్రంలోని పాచవ్వ గుట్ట నుండి అక్రమంగా మొరం తీసుకుని తానూర్ మండలంలోని నందిగాం గ్రామానికి అక్రమంగా తరలిస్తుండగా సమాచారం అందుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారాయణ మొరం తవ్వుతున్న స్థలానికి చేరుకొని జేసీబీ లను జప్తు చేశారు.రెవిన్యూ ఇన్స్పెక్టర్ జేసీబీ దగ్గరకు వస్తున్నాడని ముందే పసిగట్టిన జేసీబీ ఆపరేటర్లు జేసీబీ లను పక్కకు జరిపి అక్కడ నుండి పరారయ్యారు.ముధోల్ మండల అధికారులు రావడం గమనించి అక్రమ మొరం తరలిస్తున్న మొరం మాఫియాదారులు అక్కడినుండి పారిపోయారు .
ముధోల్లో అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారాయణ.

## మొంతా తుఫానుతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** 'మొంథా' తుఫాను నేపథ్యంలో అప్రమత్తమైన జిల్లా పోలీసు శాఖ ఎలాంటి పరిస్థితులనైనా ధీటుగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక బలగాలు, బృందాలతో సర్వసన్నద్ధం.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ సూచన నదులు, వాగులు, వంకలు, చెరువుల్లో ఈత కొట్టేందుకు వెళ్లడం ప్రమాదకరం..దయచేసి ఎవ్వరూ ప్రమాదం కొనితెచ్చుకోవద్దు.. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 కు ఫోన్ చేస్తే తక్షణం సహాయక చర్యలు జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ వెల్లడి కడప జిల్లాలో 'మొంథా' తుఫాను నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధమైంది. జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ప్రత్యేక బలగాలతో బృందాలను ఏర్పాటు చేశారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో మూడు ప్రత్యేక బృందాలతో పాటు ప్రతి పోలీసు సబ్ డివిజన్ లో ఒక రెస్క్యూ టీమ్ సిద్ధం చేశారు. సహాయక చర్యల్లో పాల్గొనే బృందాలకు అవసరమైన లైటింగ్ సామాగ్రి, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, సహాయచర్యలు నిమిత్తం తాళ్లు, బాటన్ లతో సంసిద్ధంగా ఉంచారు. నదులు, వాగులు, వంకల పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## స్లీపర్ బస్సులపై ఆర్టీఏ తనిఖీలు.. 32 కేసులు నమోదు

**స్లీపర్ బస్సులపై ఆర్టీఏ తనిఖీలు.. 32 కేసులు నమోదు**



**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** ఏసీ స్లీపర్ బస్సులలో జరుగుతున్న అక్రమాలపై రవాణా శాఖ తన తనిఖీలను ముమ్మరం చేసింది. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఆర్టీఏ, డీటీసీ బృందాలు బస్సులను తనిఖీ చేయగా, మొత్తం 32 కేసులు నమోదు చేశారు. వాహనాల్లో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు లేకపోవడం, యూనిఫారం లేకుండా డ్రైవింగ్ చేయడం వంటి ఉల్లంఘనలను గుర్తించారు. ఈ కేసులకు సంబంధించి రూ.లక్షల్లో కాంపౌండింగ్ ఫీజు వసూలు చేశారు. రంగారెడ్డి జిల్లాలో 7 కేసులు, సౌత్ జోన్లో 11 కేసులు, ఈస్ట్ జోన్లో 3 కేసులు, ఇతర ప్రాంతాల్లో 11 కేసులు నమోదయ్యాయి.

## మేడారం లో రైతు సహకార సంఘం గోదాం ఏర్పాటు చేయాలి

మంత్రి సీతక్కకి వినతి



**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** మేడారం లో రైతు ల కోసం సహకార సొసైటీ గోదాం ఏర్పాటు చేయాలి అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కి ఈరోజు రైతు లు వినతి పత్రం ఇచ్చారు ఈరోజు మేడారం వచ్చిన మంత్రి సీతక్క గారికి రైతులు కాంగ్రెస్ పార్టీనాయకులు వినతి పత్రం ఇచ్చారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మండలం ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్రావు పటేల్,సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ మాట్లాడుతూ మేడారం లో రైతు సహకార రైతు గోదాం ఏర్పాటు చేరినట్లు అయితే మేడారం చుట్టు ప్రక్కన ఉన్న ఆరు గ్రామపంచాయతీ లలో ఉన్న 18 గ్రామాలలో రైతులకు యూరియా కోసం తాడ్వాయి వెళ్లే ఇబ్బంది తప్పుతుంది అని అన్నారు బయక్కపేట కల్వపల్లి నార్లపూర్ వెంగ్లాపూర్ గోనేపల్లి ఎలుబాక పడిగాపూర్ ఊరట్టం కొత్తూరు కన్నెపల్లి రెడ్డిగూడెం మేడారం గోనేపల్లి తదితర గ్రామాలలో రైతులకు తాడ్వాయి వెళ్లే బాధలు తప్పుతుంది అని అన్నారు ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్ప వీరమోహన్ రావు,సోషల్ మీడియా ములుగు నియోజకవర్గం ఇంచార్జి జాలిగపు జంపన్న, కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు నారాయణ, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి గజ్జెల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోతే రూ.15 లక్షల జరిమానా




**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** రాష్ట్రంలో నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకుంటామని ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ హెచ్చరించింది. విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి సంస్థలకు రూ.15 లక్షల జరిమానా విధిస్తామన్న కమిషన్. కోర్సు పూర్తయినా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ఫీజలు అధికంగా వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు అందాయి. ఇవి విద్యార్థుల చదువులు, ఉద్యోగావకాశాలను దెబ్బతీస్తాయి. ఇలాంటి సంస్థలకు జరిమానా, గుర్తింపు రద్దుచేసేందుకు విశ్వవిద్యాలయానికి సిఫార్సు చేస్తామన్న కమిషన్.రూల్స్ ప్రకారం ఒరిజినల్ సర్టిఫికెట్లను విద్యాసంస్థలు తీసుకోకూడదు.
విద్యార్థులకు సమస్యలు ఉంటే 87126 27318,
08645 -274445 లకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయం లో ఏసీబీ కి చిక్కిన గ్రామ పరిపాలనధికారి.



**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** కొత్తగూడెం ఏసీబి డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యం లో ములకలపల్లి లో గ్రామ పరిపాలనధికారి రెడ్ హ్యాండెడ్ గ పట్టివేత.గ్రామ పరిపాలనాదికారి బానోత్ శ్రీనివాస్ నాయక్ పూసుగూడెం వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ కు సంబంబదించి 60 వేలు లంచం డిమాండ్ చేసి ముందుగా 40 తీసుకున్నాడు. మిగతా బాలన్స్ లంచం తీసుకుంటు ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయం లో ఏసీబీ కి చిక్కాడు.

## నీటి గుంతలో పడి అక్కాచెల్లెళ్లు మృతి



**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** నీటి గుంతలో పడి అక్కాచెల్లెళ్లు మృతి చెందిన సంఘటన హైదరాబాద్ ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్సీనగర్లో విషాదం చోటుచేసుకుంది. ఇద్దరు అక్కా చెల్లెళ్లు నీటి గుంతలో పడి ప్రాణాలు కోల్పోయారు. ఆదివారం సెలవు దినం కావడంతో తల్లిదండ్రులు ఊరెళ్లగా పశు వులకు నీళ్లు తాపడానికి వెళ్లిన ఇద్దరు బాలికలు గుంతలో పడి మృతి చెందారు. అంకుషాపూర్కు చెందిన కొండల మల్లేష్ కుమార్తెలు హరిణి(16), గాయత్రి(13) గా గుర్తించారు. మృతి చెందిన కుమార్తెలను చూసి తల్లిదండ్రులు బోరున విలపించడంతో ఎక్కడున్నారు మనసుల్ని కలిచివేసింది.

## సైనిక్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :- 2026-27 విద్యా సంవత్సరానికి 6, 9 తరగతులలో ప్రవేశాల కోసం ఎం టి ఏ నోటిఫికేషన్ విడుదల చేసింది.దరఖాస్తుల గడువు అక్టోబర్ 30తో ముగియనుంది.10- 12 ఏళ్లు (6వ తరగతి), 13-15 ఏళ్లు (9వతరగతి) మధ్య వయస్సు ఉన్న విద్యార్థులు%ఐషఐ.ఖఅంంవవ.ే్ఖ.అఅఐ.అఅ% ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు అవకాశం ఉంటుంది. ప్రవేశ పరీక్ష జనవరి రెండో వారంలో జరుగుతుంది.

## లక్కీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కర్నాటి మనోహర్




**గ్లోబ్ న్యూస్ 24/7 మహేశ్వరం అక్టోబర్ 26** నా మనవడు మా రెండవ కూతురు భారత వందన పృథ్వీరాజ్ గార్లరు ఏకైక కుమారుడు లక్కీ, పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న కర్నాటి ఫ్యామిలీ కర్నాటి మనోహర్, మీనాక్షి, మా ఏకైక కుమారుడు కర్నాటి చంద్రకాంత్, భారత వైష్ణవి, భారత శ్రీలు, వీరందరూ పాల్గొన్న పుట్టినరోజు వేడుకలు హైదరాబాద్ రామ్ నగర్ నందు వారి యొక్క స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో మా కర్ణాటక ఫ్యామిలీ మరియు భారత ఫ్యామిలీ పాల్గొనడం జరిగింది నా మనవడు లక్కీ మంచి ఉన్నత చదువులు చదివి ఉన్నత పదవులు పొంది జీవితంలో అధిరోహించాలని దేశ విదేశాలలో మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని కోరుకుంటూ ఒక ఐఏఎస్ ఐపీఎస్ స్థాయి అధికారిగా ఎదిగి మీ తాత గారి పేరు ప్రఖ్యాతలు ప్రపంచ స్థాయిలో వెలగాలని కోరుకుంటూ మీ తాత కలలుగన్న కలలను నిజం చేయాలని భారత వంశానికి కర్నాటి వంశానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చి మా రెండు కుటుంబాలను తెలంగాణలోనే కాకుండా భారతదేశంలో బంగారు బాటలు వేయాలని కోరుకుంటూ నిన్ను అభిమానించే మీ తాత కర్ణాటక మనోహర్ మహేశ్వరం తెలంగాణ పద్మశాలి సంఘం వైస్ చైర్మన్ ప్రజా సేవకుడు సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం టిఆర్ఎస్ పార్టీ నాయకుడు

## వి.ఎం.ఆర్ కాపు సేవ సమితి ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనాలు.

**చిత్రపటంలో కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్- ఈటల రాజేందర్ బిజెపి.**

**వనభోజనాల ఆరాధ్య దైవ కుటుంబీకులు.**



**గ్లోబ్ న్యూస్ అక్టోబర్ 26 ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్,** మేడ్చల్ జిల్లా. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని హెచ్ఎంటి శివాలయం దేవస్థానం వద్ద వి.ఎం.ఆర్ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనభోజనాలకు గౌరవ అతిథులుగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం గౌడ్,. . బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. అనంతరము శ్రీశైలం గౌడ్ కోన మాట్లాడుతూ కార్తీక మాసం వచ్చింది అంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలు కుల సంఘాల వారిగా వనభోజనానికి వెళుతూ ఉంటారు. గత పూర్వకాలం నుండి వచ్చే ఆచారాలను, సంస్కృతులను ఉల్లాసంగా, ఉత్సవాలలాగా పంచుకుంటారు. ఈ కార్యక్రమంలో విఎంఆర్ కాపు సేవా సమితి అధ్యక్షులు మూర్తి కోటేశ్వరరావు, వర్క్ ఏం ప్రెసిడెంట్ వెంకట్, కోటేశ్వరరావు, మల్లారెడ్డి, ఎంఎస్ వాసు, వెంకట్ రాఘవరావు, ఉపాధ్యక్షుడు నాగ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## శుభ సాయంత్రం "పోలీస్ స్మారక దినోత్సవం" సందర్భంగా ఈరోజు 27.10.2025న,




**గ్లోబ్ న్యూస్ 24/7 ఎడిటర్.** నేను, సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలతో కలిసి హయత్నగర్ ప్రభుత్వ పాఠశాల - గాంధీ విగ్రహం - ప్రధాన రహదారి - కెప్టెన్ కుక్ - పాత హయత్నగర్ - ప్రభుత్వ ఉన్నత పాఠశాల హయత్నగర్ వద్ద సైకిల్ ర్యాలీ నిర్వహించాము.

## బీటీ రోడ్డు సాంక్షన్ చేయాలని భైంసా సబ్ కలెక్టర్కు వినతి పత్రం

గైక్వాడ్ సాయినాథ్ ఝురి



**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** నిర్మల్ జిల్లా తానూర్ మండలం లోని ఝురి బి గ్రామం బోల్స నుండి ఝురి బి, ఝురి బి తండ గ్రామం వరకు బిటి రోడ్డు నియమించాలని సోమవారం ప్రజావాణి లో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కి వినతి పత్రం అందించిన యువనాయకుడు గైక్వాడ్ సాయినాథ్.ఝురి బి గ్రామ%శీ% మరియు ఝురి బి తండ గ్రామాల కొత్త రహదారి మరమ్మత్తు లేదా నిర్మాణం కోసం
బిటి రోడ్డు (బోల్సా గ్రామం సమీపం నుండి ఝురి బి, ఝురి బి తండ కు అనుసంధానించే రోడ్డు గుంతలు మరియు అసమాన ఉపరితలాలతో అధ్వాన్నంగా ఉంది. అలాగే ఉపాధ్యాయులకు బాగా ఇబ్బందిగా మారింది.
విద్య, ఆరోగ్య సంరక్షణ, మార్కెట్లు వంటి ముఖ్యమైన సేవలను పొందేందుకు గ్రామస్తులకు ఈ రోడ్డు ఒక్కటే మార్గం.
అధ్వాన్నమైన రోడ్డు పరిస్థితి పాఠశాల పిల్లలు, రైతులు మరియు రోజువారీ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది.
వీలైనంత త్వరగా కొత్త బిటి రోడ్డును మంజూరు చేసి మరమ్మతులు చేయాలని లేదా కొత్తగా రోడ్డు వేయాలని, కొత్తగా బిటి రోడ్డు మంజూరు చేయాలని కోరడం జరిగింది. కలెక్టర్ వెంటనే కొత్త రోడ్డును మంజూరు చేసేలా చూస్తానని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు యువ నాయకుడు గైక్వాడ్ సాయినాథ్ అన్నారు.

# మొంత తుఫానుతో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నల్గొండ జిల్లా కలెక్టర్**



**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** మొంత తుఫాన్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్గొండ జిల్లా కలెక్టర్ అన్నారు. రైతులు తడిసిన దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావద్దు. విద్యుత్తు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న లోతట్టు ప్రదేశా లకు ప్రజలు వెళ్ళొద్దు. రానున్న రెండుమూడు రోజుల్లో "మొంత" తు ఫాన్ ప్రభావం నల్గొండ జిల్లా లో తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ విష యంపై ప్రజలను అప్రమత్తం చేయా ల్సిందిగా ఆమె అధికారులు ఆదే శించారు. ఆదివారం ఆమె ఈ విషయమై సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రానున్న 2,3 రోజులు రాష్ట్రంలోని 6 జిల్లాలో " మొంత" తుఫాను కార ణంగా ఒక మాదిరి వర్షాలు మొద లుకొని, భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, అందులో నల్గొండ జిల్లా కూడా ఉందని, అం దువల్ల జిల్లాలోని లో తట్టు ప్రాంతా లలో కిందికి వేలాడే విద్యుత్ వైర్లు , వంగిన విద్యుత్ పోల్స్, ట్రాన్సా ర్మర్ల వల్ల ప్రమాదం ఉన్నందున వ ద్దకు ప్రజలు, అప్రమత్తంగా ఉండా లని చెప్పారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రా ల కు తడిసిన ధాన్యాన్ని ఎట్టి పరిస్థి తుల్లో తీసుకురావద్దని విజ్ఞప్తి చేశా రు. రానున్న మూడు రో జులు త హసిల్దారులు వారు పని చేసే కార్య స్థానాలలోనే ఉండాలని, ఒకవేళ ఇదివరకె సెలవు దరఖాస్తు చేసి ఉంటే సెలవులన్నీ రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యా న్ని కొనుగోలు కేంద్రాల నుండి వెంటనే మిల్లులకు పంపించాలని ఆదేశించారు.

తహసిల్దార్లు వారి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేయడమే కాకుండా, నాణ్యత కలిగిన ధాన్యాన్ని మిల్లులకు తర లించేందుకు లారీలను సిద్ధం చేసుకోవాలని అన్నారు

# అడ్డగోలు నిర్మాణాలకు కేరాఫ్ హైదరాబాద్

ప్రమాణాలకు నిలబడని కట్టడాలు

పట్టించుకోని అధికారులు

చెలరేగుతున్న రియల్టర్లు



**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27:-** హైదరాబాద్! ప్రపంచంలోనే ప్రఖ్యాత నగరంగా ఎదిగిన మెట్రోపాలిటన్ సిటీ! కానీ అంతర్జాతీయ ఖ్యాతిని దెబ్బతీసేలా నగరంలోని నిర్మాణ పరిస్థితులు ఉంటున్నాయన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అడ్డూ అదుపూ లేకుండా జరుగుతున్న హైదరాబాద్ మహానగర అభివృద్ధి గురించి ప్రభుత్వం, పౌరసమాజం మేల్కొనవలసిన సమయం ఆసన్నమైందని నిపుణులు చెబుతున్నారు. నగరాభివృద్ధిలో పాటించవలసిన అన్ని ప్రమాణాలనూ ఉల్లంఘించి నిర్మాణరంగం విస్తరిస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. నగరంలో ఎక్కడపడితే అక్కడ ఆకాశ హర్మ్యాల నిర్మాణాలను అనుమతిస్తున్నారు. అనుమతించిన చోట కూడా అడ్డగోలుగా అపరిమిత నివాసాలను గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. దీంతో నగరంలో ఏ మూల చూసినా ట్రాఫిక్ జామ్‌లు నిత్యకృత్యాలు అయ్యాయి. తాగునీరు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలపై విపరీతమైన ఒత్తిడి పెరుగుతున్నది. నగరంలో పచ్చదనం బాగా తగ్గిపోతున్నది. సైబర్ టవర్స్ నుంచి నియోపోలిస్ దాకా ఒక్కటి కూడా విశాలమైన ఉద్యానవనం లేదు. ఉన్న భూమినంతా ప్రభుత్వం వేలం వేసుకుంటూ పోతున్నది. సామాన్యుల సంగతి సరేసరి.. ఎగువ మధ్యతరగతి వర్గాల ప్రజలు కూడా నివాసాలు కొనుక్కోలేని విధంగా భూముల ధరలను, ప్లాట్లు, ఫ్లాట్ల ధరలను రిగ్గింగ్ చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో అమ్మకం కాని నివాస యూనిట్ల సంఖ్య ఏటేటా పెరుగుతున్నది. అదే సమయంలో ఖాళీగా ఉండే వాణిజ్య భవనాల సంఖ్యా పెరుగుతున్నది.

**కృత్రిమ వాతావరణంలో.. కుక్కేస్తున్నారు!**

మన్నికయిన, నివాసయోగ్యమైన, తగినంత ఖాళీస్థలం, ఉద్యానవనాలతో కూడిన నిర్మాణాల బదులు కృత్రిమమైన వాతావరణంలో వేలాది మందిని కుక్కే విధంగా నిర్మాణాలు జరుగుతున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు ప్రధానంగా రెండు కారణాలు. మొదటిది, నగరంలో జోనింగ్ విధానం అంటూ లేదు. రెండు.. ఎంత వైశాల్యంలో ఎంత స్థల (ఎస్ఎఫ్టీ) నిర్మాణం చేయవచ్చు అన్నదానికి సంబంధించిన పరిమితి లేదు. దేశంలో అన్ని నగరాల్లో %-%వైశాల్యం, నిర్మించే స్థల సూచీ (ఎఫ్ఎస్ఐ)%-% అమలులో ఉంది. నేషనల్ బిల్డింగ్ కోడ్ ప్రకారం ఒక అడుగు విస్తీర్ణంలోని భూమికి 1.5 నుంచి 2.5 అడుగుల విస్తీర్ణం స్థలాన్ని(ఎస్ఎఫ్టీ) నిర్మించుకోవడానికి అనుమతిస్తారు. నగరాన్ని జోన్లుగా విభజించి కొన్ని జోన్లలో మాత్రమే ఆకాశ హర్మ్యాలను నిర్మించడానికి అనుమతిస్తారు. కానీ హైదరాబాద్‌లోనే అన్ని పరిమితులను ఎత్తివేసి నిర్మాణాలను అనుమతిస్తున్నారు.

**ఎఫ్ఎస్ఐ నిబంధన ఎత్తేసిన వైఎస్**

నిర్మాణరంగాన్ని ప్రోత్సహించే పేరుతో ఎఫ్ఎస్ఐ నిబంధనను 2006లో అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఎత్తివేసింది. అయినా అసాధారణ నిర్మాణాలేవీ పెద్దగా జరుగలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిర్మాణ రంగానికి రెక్కలు వచ్చాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం అపరిమిత నిర్మాణాలను అనుతిస్తూ పోయింది. పార్కులు, స్కూళ్లు, కమ్యూనిటీ స్థలాలు అంటూ ఏమీ లేకుండా చుక్కలనంటే నిర్మాణాలకు పచ్చ జెండాలు ఊపారు. ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు తాను ఎఫ్ఎస్ఐని తిరిగి ప్రవేశపెడతానని కూడా చెప్పారు. రెండేళ్లయినా ఆ ఊసు లేదు. నిర్మాణాల విశ్వరూపం ఎలా ఉందంటే%-% ఏడున్నర ఎకరాల్లో 3500 నివాస యూనిట్ల నిర్మాణం జరుగుతున్నది. ఎఫ్ఎస్ఐ నిబంధన లేకపోవడంతో దేశంలోని ఎక్కడెక్కడి నిర్మాణ సంస్థలూ హైదరాబాద్‌లోనే పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో భూముల ధరలు, ఫ్లాట్లు, విల్లాల ధరలూ ఆకాశాన్నంటుతున్నాయి.

**ఒకవైపే కేంద్రీకరణ**

అన్ని వైపులా విస్తరించడానికి అవకాశం ఉన్న హైదరాబాద్ నగరంలో ఒకేవైపు నిర్మాణాలు కేంద్రీకృతం అవుతున్నాయి. దీని వల్ల హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నియోపోలిస్ ప్రాంతాలపై విపరీతమైన ఒత్తిడి పెరుగుతున్నది. ఒక చదరపు కిలోమీటరు విస్తీర్ణంలో 60కిపైగా టవర్లు నిర్మిస్తున్నారంటే.. భవిష్యత్తులో ఆ ప్రాంతం ఏమి కానున్నదో అర్థం చేసుకోవచ్చు. గచ్చిబౌలి నుంచి నార్సింగి వరకు గత ఐదు సంవత్సరాల్లోనే రెండుసార్లు రోడ్ల విస్తరణ జరిగింది. ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకుని పెంచిన గ్రీన్ స్పేస్ అంతా హరించుకుపోతున్నది. ఈ ప్రాంతాల్లో ప్రయాణించాలంటే ఉదయం, సాయంత్రం నరకమే చూడవలసి వస్తున్నదని వాహనదారులు చెబుతున్నారు. రెండు మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి కూడా కనీసం అరగంట నుంచి గంట సమయం వెచ్చించవలసి వస్తున్నది.

**ఎన్బీసీ ప్రమాణాలేమిటి?**

నేషనల్ బిల్డింగ్ కోడ్ ఆఫ్ ఇండియా ప్రకారం సాధారణంగా ఎకరానికి 30 నుంచి 100 నివాస యూనిట్ల వరకు ఉండవచ్చు. మహానగరాల్లో, ఆర్థిక జిల్లా ప్రాంతాల్లో అయితే ఎకరానికి 200 నివాస యూనిట్ల వరకు అనుమతించవచ్చు. జనసాంద్రత, మౌలిక సదుపాయాలు, గ్రీన్ స్పేసెస్ మధ్య తగినంత సమతుల్యత లేకపోతే నాణ్యమైన జీవన ప్రమాణాలు అందించడం సాధ్యం కాదని నిర్మాణ రంగ నిపుణులు చెబుతున్నారు. ఒక హెక్టార్ విస్తీర్ణంలో 150 నుంచి 350 మంది వరకు నివసించే విధంగా నిర్మాణాలు జరగాలని నేషనల్ బిల్డింగ్ కోడ్ సూచిస్తున్నది.

**హైదరాబాద్‌లో హెక్టారు విస్తీర్ణంలో 10,500 మంది**

ముంబైలో హెక్టారు విస్తీర్ణంలో 274 మంది నివసిస్తుంటే, ఢిల్లీలో హెక్టారుకు 239 మంది మాత్రమే నివసిస్తున్నారని ముంబైకి చెందిన ఆర్కిటెక్ట్ ఒకరు విశ్లేషించారు. ఎన్బీసీ ఇంకో ప్రమాణం కూడా చెబుతున్నది%-% ప్రతి మనిషికి నాలుగు చదరపు మీటర్ల ఓపెన్ స్పేస్ ఉండే విధంగా నగర నిర్మాణాలు ఉండాలని సూచిస్తున్నది. ఈ ప్రమాణాల ప్రకారం హైదరాబాద్‌లో ఎన్ని నిర్మాణాలు లెక్కకు వస్తాయి? ఏడున్నర ఎకరాల్లో 3500 నివాస యూనిట్లు నిర్మిస్తే అందులో సగటున నివాసానికి ముగ్గురిని లెక్కవేసినా 10500 మంది నివసించాల్సి ఉంటుంది. అంటే హెక్టారుకు సుమారు 3400 మంది నివసిస్తారు. పోనీ ఆ ప్రాంతంలో విశాలమైన గ్రీన్ స్పేసెస్ ఏమైనా ఉన్నాయా అంటే అదీ లేదు. హైదరాబాద్‌లో అనేక ఆకాశ హర్మ్యాల పరిస్థితీ ఇదే.

# కథలాపూర్ మండలం కేంద్రంలోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు



**జగిత్యాల కథలాపూర్ గ్లోబ్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** కథలాపూర్ మండలంలోని తక్కలపల్లి బొమ్మెన దూలూరు , దుంపేట, గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఐకెపి అలాగే ప్యాక్స్, సెంటర్లను కథలాపూర్ మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ అలాగే మండల కాంగ్రెస్ నాయకులు రైతుల ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి అలాగే వైస్ చైర్మన్ పులిశిరీష హరి ప్రసాద్ గార్లు మాట్లాడుతూ రైతులకు అసౌకర్యం కలగకుండా ఉండేలా అన్ని సెంటర్లలోని సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉన్న రైస్ మిల్లుకు పంపిన ధాన్యాన్ని సకాలంలో బస్తలను దింపేలా అయ్యేలా కార్యచరణ రూపొందించుకోవాల్సిందిగా అలాగే రైతులకు ఇబ్బంది కలగకుండా సెంట్రల్ సామర్థ్యానికి తగిన గోనెసంచులను, అలాగే హమాలీల కొరతను ఉండకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు, అలాగే రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, ధాన్యం కొనుగోలు చేసిన తరువాత రైతుల ఖాతాలో ప్రజా ప్రభుత్వం రూపాయలను జమ చేస్తుందని రైతులు ఎవరు ఆందోళన చెందనవసరం ఈ సందర్భంగా తెలియజేశారు , ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్,ఏపీఎం రాజయ్య, తక్కలపల్లి స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, సీసీ విజయనిర్మల, డైరెక్టర్లు వాకిటి రాజారెడ్డి, రమేష్ నాయక్, జవాజి చౌదరి, అల్లకొండ విజయ్ గౌడ్, మండల కార్యవర్గ సభ్యుడు జవాజి రవి, పిడుగు తిరుపతిరెడ్డి, యూత్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కాశవత్రి వంశీ అంబటి రాధాకృష్ణ, ఎన్ఎస్ యుఐ కన్వీనర్ ఆకుల సంతోష్ సీఈఓ ఉషకుల అరుణ్, సంజీవ్, లింగారావు, అరుణ్, రంజిత్, ఎండి మోయుద్దిన్, తదితర కాంగ్రెస్ నాయకులు అలాగే రైతులు ప్రభుత్వ అధికారులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం మక్క కొనుగోళ్ళను వెంటనే ప్రారంభించాలి

**ముధోల్ బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు పడకండి రమాదేవి డిమాండ్**

**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 26:-** ముధోల్ నియోజకవర్గంలో మొక్క జొన్న కొనుగోళ్ళను వెంటనే ప్రారంభించాలని ముధోల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు పడకంటి రమాదేవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లోకేశ్వరం మండలం పుస్పూర్ గ్రామంలో పర్యటించి రైతులతో కలిసి ముచ్చటించారు. అకాల వర్షాలతో పంట చేనులలో కల్లాలలో వద్ద మొక్కజొన్న పంటను పెట్టుకొని ప్రతిరోజు బిక్కు బిక్కుమని కాలం వెల్లదిస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జిల్లా కలెక్టర్ లోకేశ్వరం మండలంలో పర్యటించి మక్క కొనుగోళ్ళను వెంటనే ప్రారంభిస్తామని చెప్పినా ఇప్పటివరకు ప్రారంభించ లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

గత కెసిఆర్ ప్రభుత్వ హాయంలో అన్ని విధాలుగా రైతులను ప్రభుత్వం ముందు చూపుతో ప్రభుత్వం కొనుగోలును ప్రారంభించేదని ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తు మక్కా కొనుగోళ్లను ప్రారంభించడం జరగలేదని ఇప్పటికైనా వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామని ప్రారంభిస్తామని డాక్టర్ పడకంటి రమాదేవి వారితోపాటు పి.గంగాధర్ రెడ్డి, దత్తు, నరసయ్య, పరమేశ్వర్, ఎస్.కె బాబు నాయకులు తదితరాలు పాల్గొన్నారు.



# నెల్లుట్ల ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం యువకుడు మృతి

**మరో యువకుడికి తీవ్ర గాయాలు**

**గతంలో కూడా నెల్లుట్ల ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద అనేక ప్రమాదాలు జరిగాయి**



**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** జనగాం జిల్లా లింగాలగణపురం మండల పరిధి నెల్లుట్ల ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద బైక్, లారీ ప్రమాదంలో మృతి చెందిన యువకుడు రఘునాథపల్లి మండలం కంచనపల్లికి చెందిన సంజయ్ గా గుర్తించారు. తీవ్ర గాయాలైన యువకుడు లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బూడిద ప్రసాద్ గుర్తించారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ తరలించినట్లు సమాచారం. నెల్లుట్ల బ్రిడ్జి వద్ద ప్రమాదకరంగా ఉందని గతంలో కూడా ఎంతో మందిచనిపోయారని పలువురు ఆరోపిస్తున్నారు.

# తరతరాలకు స్ఫూర్తి.. కుమ్రం భీమ్ ఆశయాలను కొనసాగిద్దాం: ప్రధాని మోదీ

**మన్ కీ బాత్'లో కుమ్రం భీమ్‌ను కొనియాడిన ప్రధాని మోదీ**



**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** నిజాం దురాగతాలపై భీమ్ పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమన్న ప్రధాని. ఆదివాసీ సమాజంపై చెరగని ముద్ర వేసిన యోధుడంటూ కితాబు. భగవాన్ బిర్సా ముండా సేవలను గుర్తు చేసుకున్న ప్రధాని. వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయ్యాయని ఈ సందర్భంగా వేడుకలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. 21వ శతాబ్దం భారత్-ఆసియాన్ దేనని ఆసియాన్ సదస్సులో వ్యాఖ్యానించారు. ఆదివాసీ పోరాట యోధుడు కుమ్రం భీమ్ సాగించిన వీరోచిత పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. తన ధైర్యం, త్యాగంతో లక్షలాది మంది హృదయాల్లో, ముఖ్యంగా గిరిజన సమాజంలో ఆయన చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆదివారం జరిగిన 127వ 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనపై కుమ్రం భీమ్ చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "20వ శతాబ్దం ప్రారంభంలో స్వాతంత్ర్యం వస్తుందనే ఆశలు లేని సమయంలో హైదరాబాద్ ప్రజలు బ్రిటిష్ వారితో పాటు క్రూరమైన నిజాం దురాగతాలను కూడా భరించాల్సి వచ్చింది. పేదలు, ఆదివాసీలపై వర్ణనాతీతమైన దౌర్జన్యాలు జరిగాయి. వారి భూములను లాక్కుని, భారీగా పన్నులు విధించారు. ఎదురు తిరిగిన వారి చేతులు నరికేశారు. అలాంటి భయంకర పరిస్థితుల్లో, కేవలం 20 ఏళ్ల యువకుడైన కుమ్రం భీమ్ ఆ అన్యాయాన్ని ఎదిరించి నిలబడ్డాడు" అని వివరించారు.

# ప్రజా ప్రభుత్వంలో గిరిజన ప్రాంతాలకు సంక్షేమం చేరువ నిర్మల్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్



**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** నిర్మల్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ పార్టీ చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, తెల్ల రేషన్ కార్డులు, సన్న బియ్యం, నాణ్యమైన విద్యుత్తు సరఫరా వంటి సంక్షేమ పథకాలు ఇప్పుడు మారుమూల గిరిజన గూడాలు, తండాలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రవేశ దశకు చేరుకోవడం ప్రజలకు శుభసూచకమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, స్థానిక ఎమ్మెల్యే వెడమ్మ బొజ్జు పటేల్ కృషితో అనేక అభివృద్ధికార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించండి అదనపు కలెక్టర్



**గ్లోబ్ న్యూస్ 24/7 అక్టోబర్ 27 :-** ప్రజావాణి దరఖాస్తులను త్వరి తగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశిం చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆయన ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Eda Satyanarayana. And Printed at SS graphics Printers, #1-74, Old affeezpet, Miyapur, Tirumalagiri, Hydrabad, Telangana.
Published at Sri Venkateswara Publications, #1-74, Old affeezpet, Miyapur, Tirumalagiri, Hydrabad(Dist), Telangana, EDITOR Eda Satyanarayana, Titile Code : TS-02-0202828